అక్షర విజేత
రిపోర్టర్లు కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885



తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITOR
7702866885
9059324231
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231



ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :14 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ బుధవారం- 17 - సెప్టెంబర్- 2025


## నేడు లండన్‌లో 150 మంది సీఈఓలతో మంత్రి నారా లోకేశ్ రోడ్ షో



- లండన్‌లో మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలో ఇన్వెస్టర్స్ రోడ్ షో
- విశాఖ పార్టనర్‌షిప్ సమ్మిట్-2025కు గ్లోబల్ లీడర్లకు ఆహ్వానం
- ఏపీలో పెట్టుబడి అనుకూల విధానాలను వివరించనున్న మంత్రి
- గత 15 నెలల్లో వచ్చిన రూ.10 లక్షల కోట్ల పెట్టుబడుల ప్రస్తావన
- హిందూజా, రోల్స్ రాయిస్ వంటి దిగ్గజ సంస్థలతో ప్రత్యేక భేటీలు
- రోడ్ షోకు హాజరుకానున్న 150 మందికి పైగా గ్లోబల్ కంపెనీల సీఈఓలు

# ప్రజలకు సంతృప్తి స్థాయిలో సేవలందించాలి

## రెవెన్యూశాఖ పనితీరుపై చంద్రబాబు ఆగ్రహం

- కలెక్టర్ల చూసే దస్త్రాల నాణ్యతను స్వయంగా పరిశీలిస్తానని సీఎం హెచ్చరిక
- రెండు నెలల్లో 100% ఫైళ్ల ఆన్‌లైన్‌లో ఉండాలని స్పష్టం
- కలెక్టర్లు చూసే దస్త్రాల క్వాలిటీ ఎంత ఉందో కూడా తనిఖీ చేస్తానని స్పష్టం చేశారు.



మిగతావి 2లో

అమరావతి : ఎన్ని సార్లు చెబుతున్నా రెవెన్యూ శాఖ ప్రజలకు సంతృప్తి స్థాయిలో సేవలు అందించటం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆక్షేపించారు. కలెక్టర్లు చూసే దస్త్రాల క్వాలిటీ ఎంత ఉందో కూడా తనిఖీ చేస్తానని స్పష్టం చేశారు. రెండు నెలల్లో 100 శాతం అన్ని ఫైళ్లు ఆన్‌లైన్?లో ఉండాల్సిందేనని తేల్చిచెప్పారు.

## జగన్‌కి సానుభూతి నటన తప్ప రైతులపై చిత్తశుద్ధి లేదు: అచ్చెన్నాయుడు



- జగన్‌కి సానుభూతి నటన తప్ప రైతులపై చిత్తశుద్ధి లేదని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు.
- జగన్ పాలనలో రైతులు కన్నీళ్లు పెట్టారని విమర్శించారు.

అమరావతి,సెప్టెంబరు16: వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై మంత్రి అచ్చెన్నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. రైతుల పట్ల జగన్ మొసలి కన్నీరు కారుస్తున్నారని ధ్వజమెత్తారు. రైతాంగం అభివృద్ధిపై చిత్తశుద్ధిలేని జగన్ అబద్ధపు సానుభూతి నటన కనపరుస్తున్నారని మండిపడ్డారు. ఇవాళ(మంగళవారం) అమరావతి వేదికగా మీడియాతో

# మోదీ మొదటి సమావేశంలోనే ఆ మాట చెప్పారు

ఢిల్లీ : ప్రముఖ నటుడు అక్కినేని నాగార్జున, ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో తనకున్న ప్రత్యేక అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. రేపు (సెప్టెంబరు 17) ప్రధాని మోదీ 75వ జన్మదినం సందర్భంగా, 2014లో ఆయనతో జరిగిన తొలి సమావేశంలోని మధుర జ్ఞాపకాలను నాగార్జున సామాజిక మాధ్యమ వేదికగా పంచుకున్నారు. ఆ భేటీలో మోదీ తనకు జీవితాంతం గుర్తుండిపోయే ఒక అమూల్యమైన సలహా ఇచ్చారని వెల్లడించారు. ఈ విషయమై నాగార్జున ఒక వీడియోను విడుదల చేశారు. 2014లో గాంధీనగర్‌లో తొలిసారి మోదీని కలిశానని ఆయన గుర్తు చేసుకున్నారు. ఆ సమావేశంలో మోదీ తనతో మాట్లాడుతూ,

- ప్రధాని మోదీ 75వ పుట్టినరోజు సందర్భంగా నాగార్జున శుభాకాంక్షలు
- 2014లో తొలిసారి మోదీని కలిసిన నాటి జ్ఞాపకాలు వెల్లడి
- ఎంత ఎదిగినా వినయం వీడొద్దని ప్రధాని సలహా ఇచ్చారన్న నాగార్జున
- అభిమానులతో తాను నడుచుకున్న తీరును మోదీ గుర్తుచేయడంపై ఆశ్చర్యం
- మన్ కీ బాత్' లో ఏఎన్నార్ ను స్మరించుకున్నారని వెల్లడి
- భారత్ కు మళ్లీ మీరే కావాలంటూ ఆకాంక్ష



## ఆపరేషన్ సిందూర్?లో మసూద్ అజర్ కుటుంబీకులు ముక్కలైపోయారు'

- జైషే మహమ్మద్ కమాండర్ కీలక వ్యాఖ్యలు
- మసూద్ అజర్ కుటుంబీకులు ముక్కలు ముక్కలయ్యారన్న జైషే మహమ్మద్ కమాండర్
- సాయుధ మిలిటెంట్ల భద్రత నడుమ సభా వేదికపై సంచలన కామెంట్స్



ఢిల్లీ : భారత్ నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్'తో పాక్ ఉగ్రవాద సంస్థలు కకావికలమైన విషయం మరోసారి రుజువైంది. స్వయంగా జైషే మహమ్మద్ ఉగ్రవాద సంస్థ కమాండర్ ఇలియాస్ కశ్మీరీ ఈవిషయాన్ని తాజాగా ఓ సభ వేదికగా వెల్లడించాడు. దీనికి సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

**'మసూద్ అజర్ కుటుంబీకులు ముక్కలైపోయారు'**

'మాపై వేసిన ఉగ్రవాదపు ముద్రను గుండెలపై మోస్తూ ఈ దేశం (పాకిస్థాన్) కోసం, మిగతా..2లో

## ఏపీ వ్యాప్తంగా వెయ్యి ఆలయాలు నిర్మిస్తున్నాం

- ప్రతి నియోజకవర్గంలో ఆరు వరకు ఆలయాలు నిర్మించాలని టీటీడీ నిర్ణయం
- బ్రహ్మోత్సవాలను పరిశీలించనున్న ఇస్రో
- 10 రోజుల పాటు వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు



తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల నిర్వహణను ఈసారి భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) శాస్త్రవేత్తలు పరిశీలించనున్నారని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. మంగళవారం జరిగిన ధర్మకర్తల మండలి సమావేశం అనంతరం ఆయన మీడియాకు కీలక నిర్ణయాలను వెల్లడించారు. ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా వెయ్యి ఆలయాలను నిర్మించాలని నిర్ణయించినట్లు బీఆర్ నాయుడు తెలిపారు. మతమార్పిడులను అరికట్టే లక్ష్యంతో శ్రీవాణి ట్రస్టుకు మిగతా..2లో

## ఉత్తరాఖండ్‌లో క్లౌడ్ బరస్ట్- దెహ్రాదూన్‌ను ముంచెత్తిన వరదలు

- 8 మంది కార్మికులు మృతి!
- మరోసారి క్లౌడ్ బరస్ట్?- పలువురు గల్లంతు



ఢిల్లీ : ఉత్తరాఖండ్ దెహ్రాదూన్‌లో మేఘవిస్ఫోటనం సంభవించింది. సహస్రధారలో పోటెత్తిన మెరుపువరదల్లో పలువురు గల్లంతయ్యారు. వరదతో పాటు వచ్చిన బురద, ఇతర శిథిలాల తాకిడికి అనేక ఇళ్లు, దుకాణాలు, హొటళ్లు దెబ్బతినగా, వాహనాలు నీటిలో కొట్టుకుపోయాయి. సహాయకచర్యలు చేపట్టిన ఎన్డీఆర్?ఎఫ్?, ఎస్?డీఆర్?ఎఫ్? బృందాలు, ప్రభావిత ప్రాంతాల ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాయి.

విద్యాసంస్థలకు సెలవులు

దెహ్రాదూన్‌లో విద్యాసంస్థలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది. మిగతా..2లో

## తెలంగాణలో అసమర్థ పాలన కొనసాగుతోంది



- నాలాలో కొట్టుకుపోయిన ముగ్గురు వ్యక్తులు
- మూడు రోజులు గడుస్తున్నా వెలికితీయకపోవడంపై ఆగ్రహం
- ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఘటనలో మృతదేహాలను ఇప్పటికీ గుర్తించలేదని విమర్శ

# ట్రాన్స్‌జెండర్‌లకు గౌరవం.. రేవంత్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం

- హైదరాబాద్ మెట్రోలో 20 మంది ట్రాన్స్‌జెండర్లను సెక్యూరిటీ గార్డులుగా తెలంగాణ ప్రభుత్వం నియమించింది.
- ఈ క్రమంలో మెట్రో రైల్ లిమిటెడ్ సెక్యూరిటీ గార్డులుగా నియమిస్తూ నియామక పత్రాలను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అందజేశారు.



గార్డులుగా నియమిస్తూ నియామక పత్రాలు అందజేశారు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్. సెక్యూరిటీ గార్డు నియామకాల కోసం దాదాపు 300 నుంచి 400 మంది దరఖాస్తు చేసుకోగా, నైపుణ్యం కలిగిన వారిని ఎంపిక చేసింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.

హైదరాబాద్,సెప్టెంబరు16 : హైదరాబాద్ మెట్రో లో 20 మంది ట్రాన్స్‌జెండర్ల ను సెక్యూరిటీ గార్డులుగా నియమించింది తెలంగాణ ప్రభుత్వం . ఈ క్రమంలో మెట్రో రైల్ లిమిటెడ్ సెక్యూరిటీ

**ఆదర్శంగా నిలవాలి: మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. మిగతా..2లో

## రేవంత్ రెడ్డి వల్ల హైదరాబాద్ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలింది



- గత 22 నెలలుగా కాంగ్రెస్ పార్టీ అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలపై రాష్ట్ర ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని కేటీఆర్
- జూబ్లీహిల్స్ నుంచి బీఆర్ఎస్ విజయయాత్రను తిరిగి ప్రారంభించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీ, ముఖ్యంగా రేవంత్ రెడ్డి సృష్టించిన భయం కారణంగా హైదరాబాద్ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలింది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## మోదీ మొదటి సమావేశంలోనే ఆ మాట చెప్పారు

"నా స్నేహితుల పిల్లలు మిమ్మల్ని ఫోటో అడిగినప్పుడు, మీరు ఎంతో ఆప్యాయంగా దగ్గరకు పిలిచి ఫోటో దిగారని వాళ్లు నాతో చెప్పారు. మీ చుట్టూ భద్రత ఉన్నా మీరు అలా చేయడం వాళ్లకు బాగా నచ్చింది" అని అన్నారని నాగార్జున గుర్తు చేసుకున్నారు. ఈ సంఘటనను ప్రస్తావిస్తూ మోదీ, "మీలో ఉన్న ఆ వినయాన్ని, సహానుభూతిని ఎప్పటికీ వదులుకోవద్దు. మనిషికి అవి చాలా ముఖ్యం" అని తనకు సలహా ఇచ్చారని నాగార్జున పేర్కొన్నారు. ఆ చిన్న విషయాన్ని కూడా మోదీ గుర్తుపెట్టుకుని చెప్పడంతో తాను ఆశ్చర్యపోయానని అన్నారు. తన తండ్రి అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి సందర్భంగా ప్రధాని 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ఆయనను స్మరించుకోవడం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని నాగార్జున తెలిపారు. దేశం కోసం మోదీ తన వ్యక్తిగత జీవితాన్ని, ఎన్నో కోరికలను త్యాగం చేశారని నాగార్జున ప్రశంసించారు. ప్రధాని మోదీకి ముందస్తు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ, "సర్, మీరు ఆరోగ్యంగా ఉండాలి. భారతదేశానికి మీరు మళ్లీ కావాలి, దేశానికి మీ అవసరం ఉంది" అని నాగార్జున తన వీడియోలో పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు.

## తెలంగాణలో అసమర్థ పాలన కొనసాగుతోంది

హైదరాబాద్: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అసమర్థ పాలన కొనసాగుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. భారీ వర్షాల కారణంగా హైదరాబాద్‌లో నాలాలో కొట్టుకుపోయిన ముగ్గురి మృతదేహాలను మూడు రోజులు గడుస్తున్నా వెలికితీయకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలిన ఘటనలో ఆరుగురి మృతదేహాలను ఇప్పటికీ గుర్తించలేకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని అన్నారు. కనీసం తమ ఆప్తులను చివరి చూపు కూడా చూసుకోలేని ఆ బాధిత కుటుంబాల ఆవేదన, గుండెకోత మానవత్వం లేని కాంగ్రెస్‌కు వినిపించడం లేదా? అని ఆయన ప్రశ్నించారు. నాలాల్లో బలి అయిన ముగ్గురి మృతదేహాలను కూడా గుర్తించకపోతే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని కేటీఆర్ హెచ్చరించారు.

## జగన్‌కి సానుభూతి నటన తప్ప రైతులపై చిత్తశుద్ధి లేదు: అచ్చెన్నాయుడు

మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడారు. జగన్ పాలనలో రైతులు కంటతడి పెట్టారని విమర్శించారు. జగన్‌కు పంట మద్దతు ధర విధానం తెలుసా అని ప్రశ్నించారు. రైతులకు అండగా నిలబడటం అంటే డ్రామాలు కాదని, క్షేత్రస్థాయిలో ఫలితాలు చూపించాలని సవాల్ విసిరారు. ఉల్లి, టమాటా రైతుల దీనస్థితి అంటూ జగన్ మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. రైతుల కష్టాలను నిజంగా పట్టించుకునే హృదయం జగన్‌కి ఉంటే.. తన పాలనలో రైతులను ఎందుకు దోపిడీకి గురి చేశారని ప్రశ్నించారు మంత్రి అచ్చెన్నాయుడు. రైతుల పట్ల కనీసం చిత్తశుద్ధి లేని జగన్ ఇప్పుడొచ్చి అబద్ధపు సానుభూతి నటన కనపరుస్తున్నారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉల్లి, టమాటా రైతుల కోసం ప్రత్యేక చర్యలు తీసుకుని, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, మద్దతు ధర చెల్లించిందని గుర్తు చేశారు. మద్దతు ధరలు, రైతుల గురించి మాట్లాడే కనీస అర్హత జగన్‌కు లేదని ఫైర్ అయ్యారు. రైతులకు అండగా నిలబడటం అంటే డ్రామాలు కాదని.. క్షేత్ర స్థాయిలో ఫలితాలు చూపించడమేనని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

## ఏపీ వ్యాప్తంగా వెయ్యి ఆలయాలు నిర్మిస్తున్నాం

వచ్చే నిధులను ఈ ఆలయాల నిర్మాణానికి వినియోగిస్తామని స్పష్టం చేశారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఆరు ఆలయాల వరకు నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఆయన వివరించారు. ప్రధానంగా శ్రీవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై చర్చించినట్లు ఛైర్మన్ తెలిపారు. ఈనెల 23న బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరగనుండగా, 24 నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు ఉత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. సెప్టెంబర్ 24న మీన లగ్నంలో ధ్వజారోహణం ఉంటుందని, అదే రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారని వెల్లడించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని పది రోజుల పాటు సిఫార్సు లేఖలపై జారీ చేసే వీఐపీ బ్రేక్ దర్శనాలను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు బీఆర్ నాయుడు ప్రకటించారు. ఈనెల 28న జరిగే శ్రీవారి గరుడ సేవకు సుమారు 3 లక్షల మందికి పైగా భక్తులు తరలివస్తారని అంచనా వేస్తున్నామన్నారు. భక్తుల రద్దీలో చిన్నపిల్లలు తప్పిపోకుండా ఉండేందుకు, వారి భద్రత కోసం తొలిసారిగా జియో ట్యాగింగ్ విధానాన్ని అమలు చేయబోతున్నట్లు ఆయన తెలిపారు. అంతకుముందు, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, ఇతర బోర్డు సభ్యులతో కలిసి శ్రీవారి బ్రహ్మోత్సవాల బుక్‌లెట్-2025ను ఆవిష్కరించారు.

## ట్రాన్స్‌జెండర్‌లకు గౌరవం.. రేవంత్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం

ట్రాన్స్‌జెండర్ల అభ్యున్నతికి, వారు ఆత్మగౌరవంతో జీవించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంకల్పించారని.. ఈ నేపథ్యంలోనే వీరిని నియమించారని పేర్కొన్నారు. ట్రాన్స్‌జెండర్లు సమాజంలో గౌరవంగా బతకాలనే ఉద్దేశంతో ఈ అవకాశం కల్పించామని ఉద్ఘాటించారు. వారు కష్టపడి పనిచేయాలని సూచించారు. ఇతర ట్రాన్స్‌జెండర్లకు కూడా ఆదర్శంగా నిలవాలని చెప్పుకొచ్చారు. వీరు ఈ సమాజానికి ఏ మాత్రం తక్కువ కాదని నిరూపించుకోవాలని తెలిపారు. ట్రాన్స్‌జెండర్‌లకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి కచ్చితంగా అమలు చేస్తారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.

## రేవంత్ రెడ్డి వల్ల హైదరాబాద్ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలింది

గత 22 నెలలుగా కాంగ్రెస్ పార్టీ అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలపై రాష్ట్ర ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని కేటీఆర్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ నుంచి బీఆర్ఎస్ విజయయాత్రను తిరిగి ప్రారంభించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికపై బీఆర్ఎస్ సన్నాహక సమావేశం నిర్వహించింది. కేటీఆర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి పార్టీ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ ప్రసంగించారు. బీఆర్ఎస్ పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఘన విజయం సాధిస్తుందని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గత 22 నెలలుగా కాంగ్రెస్ పార్టీ అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలపై రాష్ట్ర ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని ఆయన తెలిపారు. హైదరాబాద్‌ను తెలంగాణ ఆర్థిక ఇంజిన్‌గా మార్చిన గత పదేళ్ల తమ ప్రభుత్వ పాలనకు భిన్నంగా, కాంగ్రెస్ పార్టీ విధానాలు నగరాన్ని పూర్తిగా కుప్పకూల్చేలా ఉన్నాయని, ఈ విషయాన్ని నగర ప్రజలు గమనిస్తున్నారని కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ అభివృద్ధి కొనసాగాలంటే భారత రాష్ట్ర సమితి మళ్లీ అధికారంలోకి రావాల్సిందేనని ప్రజలు భావిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ, ముఖ్యంగా రేవంత్ రెడ్డి సృష్టించిన భయం కారణంగా హైదరాబాద్ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిందని, అన్ని రంగాలపై కాంగ్రెస్ అసమర్థ విధానాల ప్రతికూల ప్రభావం తీవ్రంగా ఉందని కేటీఆర్ గుర్తు చేశారు. సమాజంలోని అన్ని వర్గాలు కాంగ్రెస్ అసమర్థ విధానాల వల్ల నష్టపోయాయని ఆయన అన్నారు. ఈ రోజు హైదరాబాద్‌లో జరిగిన జూబ్లీహిల్స్ నియోజకవర్గ సమావేశానికి కేటీఆర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఉప ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై పార్టీ సీనియర్ నేతలు కేటీఆర్‌తో చర్చించారు. ఈ ఉప ఎన్నికలో పార్టీ నేతలంతా కలిసికట్టుగా పనిచేసి, జూబ్లీహిల్స్ నుంచి భారత రాష్ట్ర సమితి విజయయాత్రను తిరిగి ప్రారంభించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## నేడు లండన్‌లో 150 మంది సీఈఓలతో మంత్రి నారా లోకేశ్ రోడ్ షో

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌కు భారీగా పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా, రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ మంగళవారం నాడు లండన్‌లో పారిశ్రామికవేత్తలతో ఉన్నతస్థాయి రోడ్ షో నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న "పార్టనర్‌షిప్ సమ్మిట్-2025"కు ప్రపంచస్థాయి పారిశ్రామికవేత్తలను, పెట్టుబడిదారులను ఆహ్వానించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం. లండన్‌లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్, పాల్ మాల్ కన్వెన్షన్ సెంటర్‌లో భారత కాలమానం ప్రకారం రాత్రి 11:30 గంటలకు ఈ రోడ్ షో ప్రారంభమవుతుంది. ఈ కీలక సమావేశంలో యూకే డిప్యూటీ హై కమిషనర్ సుజిత్ ఘోష్, టెక్ మహీంద్రా యూరప్ విభాగం అధ్యక్షుడు హర్షుల్ అస్నానీ, ఐసీఐసీఐ బ్యాంకు యూకే సీఈఓ రాఘవ్ సింఘాల్, ఏపీఐఐసీ వైస్ ఛైర్మన్ అభిషిక్త్ కిశోర్ వంటి ప్రముఖులు పాల్గొంటారు. వీరితో పాటు గ్లోబల్ ఫండ్స్, తయారీ, సేవా రంగాలకు చెందిన సుమారు 150 మంది సీఈఓలు, ఉన్నతాధికారులు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్... రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పరిశ్రమలకు అనుమతులు ఇచ్చే ప్రక్రియను వేగవంతం చేసిన తీరును (స్పీడ్ ఆఫ్ డూయింగ్), పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉన్న విధానాలను వివరించనున్నారు. గత 15 నెలల్లో రాష్ట్రానికి రూ.10,06,799 కోట్ల విలువైన 122 భారీ ప్రాజెక్టులు వచ్చాయని, పరిశ్రమల కోసం లక్ష ఎకరాలతో ఇండస్ట్రియల్ క్లస్టర్లను సిద్ధం చేశామని ఆయన తెలియజేస్తారు. ఈ పెట్టుబడులను రాబోయే ఏడాదిలో రెట్టింపు చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని లోకేశ్ స్పష్టం చేయనున్నారు. రోడ్ షోలో భాగంగా మంత్రి లోకేశ్ ఏపీలోని పెట్టుబడి అవకాశాలపై ప్రత్యేక పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తారు. హిందూజా, రోల్స్ రాయిస్ వంటి దిగ్గజ సంస్థల ప్రతినిధులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమవుతారు. పోర్టు ఆధారిత పరిశ్రమలు, గ్రీన్ ఎనర్జీ, డిజిటల్ ఇన్నోవేషన్, ఆధునిక తయారీ రంగాల్లో ఉన్న అవకాశాలను ఆయన ప్రధానంగా ప్రస్తావిస్తారు. ఎరిక్సన్, బ్యాంక్ ఆఫ్ అమెరికా, సైయంట్, లండన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ వంటి సంస్థల ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని ట్రేడ్, టెక్నాలజీ, స్థిరమైన అభివృద్ధి వంటి అంశాలపై చర్చించనున్నారు.

# ప్రజలకు సంతృప్తి స్థాయిలో సేవలందించాలి
# రెవెన్యూశాఖ పనితీరుపై చంద్రబాబు ఆగ్రహం

మొదటి పేజి తరువాయి

మానుప్యులేషన్ లేకుండా ఫోరెన్సిక్ ఆడిటింగ్ లాంటివి కూడా తీసుకువస్తామని చెప్పారు. నెక్స్ట్ జెన్ టెక్నాలజీ వైపు మనం ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. అవేర్ ద్వారా 42 రకాల సమాచారం కలెక్టర్లకు అందుతోందని గుర్తు చేశారు. ఆర్టీజీ జిల్లా కేంద్రాలు అక్టోబరు చివరినాటికి సిద్ధం అవుతాయని తెలిపారు. జిల్లాలోని అత్యుత్తమ పరిశ్రమ, యూనివర్సిటీ, బ్యాంకు లీడ్ పార్టనర్?గా ఓ ఎకోసిస్టంను తయారు చేయాలని సూచించారు. టెక్నాలజీ అంశాలపై అక్టోబరు నెలలో మంత్రులు, హెచ్ఓడీలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నట్లు సీఎం వెల్లడించారు. సీసీటీవీ అనలటిక్స్, ఆర్టీఐహెచ్ పైనా కలెక్టర్ల సదస్సులో చర్చించారు. నవంబరులోగా డేటాలేక్ పూర్తిగా అందరికీ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. వచ్చే కలెక్టర్ల సదస్సు నాటికి జిల్లాలు ఎక్కడ ఇంప్రూవ్ చేసుకోవాలో కూడా రియల్ టైమ్?లోనే చెప్పేలా వ్యవస్థ ఉండాలని దిశానిర్దేశం చేశారు. బ్యాండ్ విడ్త్?లేని సమయం నుంచి అత్యధిక బ్యాండ్ విడ్త్?తో పనిచేసే సమయం వచ్చిందని గుర్తు చేశారు. క్వాలిఫికేషన్ కలిగిన యువ అఖిల భారత సర్వీసు అధికారుల సేవల్ని వినియోగించుకుంటామని వివరించారు. ఏపీలో టెక్నాలజీ ఎకో సిస్టం క్రియేట్ చేసేందుకు ఐదుగురు యువ అధికారులను నియమించామని తెలిపారు. లాస్ట్ మైల్ వరకూ ప్రయోజనాలు అందేలా టెక్నాలజీ వినియోగించాలని సూచించారు. వచ్చే రెండేళ్లలో ఈ ఫలితాలను కూడా అందుకోవచ్చునని తెలిపారు. ప్రభుత్వ శాఖలు అందించే వివిధ సేవలకు సంబంధించి సర్వీస్ రేటింగ్ చేస్తున్నామని, అన్ని ప్రభుత్వ సేవల్ని రేటింగ్ చేయాలని నిర్ణయించిన్నట్లు వెల్లడించారు. ఐటీ, క్వాంటం వ్యాలీ, వాట్సప్ గవర్నెన్స్, డేటా లేక్, ఆర్టీజీఎస్ లెన్స్, అవేర్ 2.0 అంశాలపై సమీక్ష నిర్వహించారు. జనవరి నుంచి చెత్త ఎక్కడా కనిపించకూడదు: కలెక్టర్ల సదస్సులో స్వచ్ఛాంధ్ర, అటవీ, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. జనవరి నుంచి చెత్త అనేది ఎక్కడా కనిపించకూడదని స్పష్టం చేశారు. స్వచ్ఛభారత్ కోసం ఏ జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు చేపట్టినా, అది రాష్ట్రమంతా వర్తింపచేయండని సూచించారు. ఏటి కొప్పాక, కొండపల్లి బొమ్మలు మన సంస్కృతీ సంప్రదాయం, ఆ వృక్షాలు పెంచడానికి కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



ఎన్ఆర్ఈజీఎస్ కింద ఘన వ్యర్థాల షెడ్లు నిర్మాణానికి కేంద్రానికి లేఖ రాయాలని నిర్ణయించారు. గిరిజన, వెనకబడిన ప్రాంతాల్లో వెదురుతో చేసే ఉత్పత్తుల కోసం ఓ కార్యక్రమాన్ని రూపొందించాలని తెలిపారు. వెదురు ఉత్పత్తులు చేసేవారికి వెదురును సరఫరా చేసేలా చూడాలని కలెక్టర్లకు సూచించారు. చేతివృత్తులు, కులవృత్తులు దెబ్బతినకుండా కాపాడాలన్నారు. సీసీ రోడ్ల నిర్మాణం సమయంలో కాలువల కోసం మళ్లీ తవ్వకుండా పైపులైన్లు పెట్టేలా ఎస్ఓపీ చేయాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అర్బన్ సౌకర్యాలతో మోడల్ పంచాయతీలుగా తీర్చిదిద్దండని ఆదేశించారు. రూరల్ ఏరియా అర్బన్ సౌకర్యాలతో ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్నారు. స్వచ్ఛత అంటే క్లీన్లీనెస్ ఒక్కటే కాదని, ప్రజల ఆలోచన కూడా మారాలన్నారు. స్వచ్ఛతాహీ సేవ సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 2వ తేదీ వరకూ చేపట్టాలని తెలిపారు. సర్క్యులర్ ఎకానమీ పాలసీలు జరగాలన్నారు. ఐదు జోన్లలో ఐదు సర్క్యులర్ ఎకానమీ పార్కులు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. రాష్ట్రంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సీసీరోడ్లు ఉన్నా డ్రెయిన్లు సరిగ్గా లేవని, మేజిక్ డ్రైన్ల నిర్మాణం చేపట్టాలని తెలిపారు. 2029కి 39 శాతానికి 2047కి 50 శాతానికి గ్రీన్ కవర్ చేరుకోవాలని ఆదేశించారు.

# ఉత్తరాఖండ్‌లో క్లౌడ్ బరస్ట్- డెహ్రాడూన్‌ను ముంచెత్తిన వరదలు

మొదటి పేజి తరువాయి

తపోవన్ ప్రాంతంలో నివాసాలు జలమయమయ్యాయి. వరదనీరు భారీగా చేరడంతో జిల్లాలోని తమ్సా, టన్స్, సాంగ్ నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. మాల్‌దేవతా ప్రాంతంలో ఓ వంతెన కొట్టుకుపోయింది. ముస్సోరీలో కూడా భారీగా నష్టం వాటిల్లినట్లు తెలిసింది. రిషికేశ్‌లో చంద్రభాగానది ప్రమాదకర స్థితిలో ప్రవహిస్తోంది. నదీ ప్రవాహంలో చిక్కుకున్న ముగ్గురిని ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది రక్షించారు.

### కార్మికుల మృతి?

ప్రేమ్‌నగర్ ప్రాంతంలో మైనింగ్ పనులు చేస్తుండగా, అకస్మాత్తుగా వరద ప్రవాహం రావడంతో అందులో అనేక మంది కార్మికులు చిక్కుకున్నారు. అందుకు సంబంధించిన వీడియో వైరల్?గా మారింది. ట్రక్కుపైన ఉన్న కార్మికులు ఒడ్డున ఉన్న ప్రజలను రక్షించమని వేడుకుంటున్నట్లు వీడియోలో కనిపిస్తుంది. కొన్ని సెకన్ల తర్వాత ట్రాలీని కొట్టుకుపోయి బోల్తా పడింది. దీంతో ఎనిమిది కార్మికులు చనిపోయినట్లు భావిస్తున్నారు అధికారులు. వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

### వరదలో చిక్కుకున్న కార్మికుల వీడియో

### నీట మునిగిన తపకేశ్వర్ ఆలయం

అదే సమయంలో భారీ వర్షాలకు తమ్సా ఉప్పొంగి



ప్రవహించడంతో ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన తపకేశ్వర్ మహాదేవ్ ఆలయం నీట మునిగింది. ఆలయ ప్రాంగణంలోకి నీరు ప్రవేశించి హనుమాన్ విగ్రహం వరకు చేరింది. అయినప్పటికీ గర్భగుడి సురక్షితంగా ఉందని ఆలయ పూజారి ఆచార్య బిపిన్ జోషి వెల్లడించారు. ఉదయం నుంచి నది భారీగా ప్రవహించడం ప్రారంభించిందని, ఆలయ ప్రాంగణం మొత్తం మునిగిపోయిందని అన్నారు. 'ఉదయం 5 గంటల నుంచి నది భారీగా ప్రవహించడం ప్రారంభించింది. ఆలయ ప్రాంగణం మొత్తం నీట మునిగిపోయింది. ఇలాంటి పరిస్థితి చాలా కాలంగా జరగలేదు. వివిధ ప్రదేశాలలో నష్టాలు సంభవించాయి. ఈ సమయంలో ప్రజలు నదుల దగ్గరకు వెళ్లకుండా ఉండాలి. ఆలయ గర్భగుడి సురక్షితంగా ఉంది. ఇప్పటివరకు ఎటువంటి మానవ నష్టం సంభవించలేదని సమాచారం" అని ఆయన అన్నారు.

### ధామికి మోదీ ఫోన్?

అయితే ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాల కారణంగా తలెత్తిన పరిస్థితిపై ఆరా తీయడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామితో ఫోన్‌లో మాట్లాడారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా ఆరా తీశారు. "ఇళ్లు, ప్రభుత్వ ఆస్తులకు చాలా నష్టం జరిగింది. జీవనోపాధి దెబ్బతింది. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా నాతో మాట్లాడి అన్ని వివరాలను తీసుకున్నారు" అని ధామి తెలిపారు. ఈ సంక్షోభ సమయంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అన్ని విధాలుగా సహాయం చేస్తామని మోదీ హామీ ఇచ్చినట్లు ధామి తెలిపారు. దీంతో కృతజ్ఞతలు చెప్పారు. వారి మార్గదర్శకత్వం, మద్దతు రాష్ట్రంలో సహాయక చర్యలను మరింత వేగవంతం చేస్తుందని పేర్కొన్నారు. ప్రభావిత ప్రాంతాల్లో పరిపాలనా యంత్రాంగం పూర్తిగా చురుగ్గా ఉందని, యుద్ధ ప్రాతిపదికన రక్షణ మరియు సహాయ కార్యకలాపాలు జరుగుతున్నాయని తెలియజేశారు. వరద ప్రభావిత ప్రాంతాలను క్షేత్రస్థాయిలో తనిఖీలు చేశారు. ఏ బాధిత కుటుంబానికి ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూసుకోవాలని, సహాయ సామగ్రి, సురక్షితమైన ఆశ్రయం, ఆహారం, నీరు, వైద్య సౌకర్యాలు వెంటనే అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. "రాష్ట్ర ప్రభుత్వం ప్రతి బాధిత కుటుంబానికి అండగా నిలుస్తుంది. పరిపాలన ఇప్పటికే హై అలర్ట్‌లో ఉంది. పోలీసులు, స్థానిక అధికారులు క్షేత్రస్థాయిలో అవిశ్రాంతంగా పనిచేస్తున్నారు" అని ధామి తెలిపారు.

# ఆపరేషన్ సిందూర్?లో మసూద్ అజర్ కుటుంబీకులు ముక్కలైపోయారు'

మొదటి పేజి తరువాయి



దేశ సరిహద్దులను కాపాడటం కోసం మేం ఢిల్లీతో పోరాడాం. కాబూల్‌తో పోరాడాం. కాందహార్‌తో పోరాడాం. అన్నింటినీ త్యాగం చేశాం. మే 7న బహవల్‌పూర్‌పై భారత్ జరిపిన దాడిలో జైషే మహ్మద్ వ్యవస్థాపకుడు మౌలానా మసూద్ అజర్ కుటుంబ సభ్యులు, వారి పిల్లలు ముక్కలు ముక్కలైపోయారు' అని ఉర్దూలో ఇలియాస్ కశ్మీరీ వ్యాఖ్యలు చేశాడు. ఈ సభా వేదికపై ప్రసంగిస్తుండగా ఇలియాస్ కశ్మీరీ పక్కన, వెనుక, ముందు అంతటా ముసుగు ధరించిన సాయుధ మిలిటెంట్లు కాపలాగా ఉండటం గమనార్హం.

### బహవల్‌పూర్‌పై భారత్ ఎందుకు ఎటాక్ చేసింది?

బహవల్‌పూర్ విషయానికొస్తే, ఇది పాకిస్థాన్‌లోని 12వ అతిపెద్ద నగరం. జైషే మహమ్మద్ ఉగ్రవాద సంస్థకు ఈ నగరమే ఆయువుపట్టు. లాహోర్‌కు దాదాపు 400 కి.మీ దూరంలో బహవల్‌పూర్ ఉంది. ఈ నగరంలో జామియా మస్జిద్ సుబహానల్లా ఉంది. దీన్నే స్థానికులు ఉస్మానో అలీ క్యాంపస్ అని పిలుస్తుంటారు. బహవల్‌పూర్‌లోని జామియా మస్జిద్ సుబహానల్లాను ప్రధాన కేంద్రంగా చేసుకొని జైషే మహమ్మద్ ఉగ్రవాద కార్యకలాపాలు నిర్వహిస్తోంది. 2000 దశకం తొలినాళ్లలో జైషే మహమ్మద్ ఉగ్రసంస్థను మౌలానా మసూద్ అజర్ స్థాపించాడు. పాక్ ఉగ్రవాదులను కశ్మీర్‌లో జిహాద్ కోసం ఉసిగొల్పాడు. గత కొన్ని దశాబ్దాల్లో భారతగడ్డపై జరిగిన ఎన్నో ఉగ్రవాద దాడుల వెనుక మసూద్ అజర్ హస్తం ఉంది. అతడిని ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించింది. అందుకే బాహ్య ప్రపంచానికి మొహం చూపించకుండా, పాకిస్థాన్‌లోనే రహస్యంగా మసూద్ అజర్ జీవితాన్ని గడుపుతున్నాడు. ఈ కారణాల వల్లే 'ఆపరేషన్ సిందూర్' వేళ ఈ ఏడాది మే 7న బహవల్‌పూర్‌లోని జామియా మస్జిద్ సుబహానల్లాపై భారత ఆర్మీ భీకర దాడులు చేసింది. నిఘా వర్గాల పక్కా సమాచారంతోనే ఈ ఎటాక్ చేసింది. భారత్ దాడి తర్వాత ఉగ్రవాది మసూద్ అజర్ వెక్కివెక్కి ఏడ్చాడని పాక్ మీడియాలో కథనాలు వచ్చాయి. భారత సైన్యం ఆపరేషన్‌లో తన ఫ్యామిలీకి చెందిన 10 మంది చనిపోయారని అతడు స్వయంగా వెల్లడించాడంటూ ఆయా కథనాల్లో ప్రస్తావించారు. భారత్ దాడి జరిపినప్పుడు వారంతా జామియా మస్జిద్ సుబహానల్లా లోపలే ఉన్నట్లు వెల్లడైంది.

### అజర్ ఆచూకీపై బిలావల్ భుట్టో కీలక వ్యాఖ్యలు

బహవల్‌పూర్‌పై భారత్ దాడి చేసిన నెల తర్వాత, జూన్‌లో పాకిస్థాన్ అగ్ర రాజకీయ నేత బిలావల్ భుట్టో జర్దారీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాది మసూద్ అజర్ ఎక్కడున్నాడో తమకు తెలియదన్నారు. ఒకవేళ అజర్ ఆచూకీపై భారత్ సరైన సమాచారాన్ని అందిస్తే, పాక్ సంతోషంగా అరెస్టు చేస్తుందని ఆయన ప్రకటించారు. పాక్ గడ్డపై అజర్ ఎక్కడున్నాడో చెప్పాలని భారత్‌ను ప్రశ్నించారు.

### పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకున్న భారత్

జమ్మూకశ్మీరులోని పహల్గాంలో ఈ ఏడాది ఏప్రిల్ 22న భీకర ఉగ్రదాడి జరిగింది. ఉగ్రవాదులు మతం గురించి అడిగి మరీ 26 మంది భారతీయ పర్యటకులను దారుణంగా హత్య చేశారు. ఈ దాడిలో చనిపోయిన వారిలో ఒక క్రైస్తవ టూరిస్టుతో పాటు ఒక స్థానిక ముస్లిం వ్యక్తి కూడా ఉన్నారు. ఎం4 కార్బైన్లు, ఏకే 47 గన్‌లతో ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. 2008 నాటి ముంబయి తర్వాత, భారత్‌లో జరిగిన అతిపెద్ద ఉగ్రదాడి ఇదే. అందుకే దీన్ని భారత సర్కారు సీరియస్‌గా తీసుకుంది. ఈ దాడిలో పాల్గొన్న వాళ్లంతా పాక్ ఉగ్రవాదులేనని భారత్ గుర్తించింది. పాకిస్థాన్‌లోని 9 ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకొని మే 7న ఆపరేషన్ సిందూర్‌ను భారత సైన్యం మొదలుపెట్టింది. జైషే మహమ్మద్, లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థల మౌలిక సదుపాయాలను ధ్వంసం చేసింది. దీన్ని పాకిస్థాన్ సైన్యం కూడా ధ్రువీకరించింది. బహవల్‌పూర్‌తో పాటు కోట్లీ, మురీద్కేలలోని ఉగ్రవాద స్థావరాలు ధ్వంసమైనట్లు వెల్లడైంది.

# దళితవాడల్లో 1000 ఆలయాలు నిర్మాణం - టీటీడీ పాలకమండలి కీలక నిర్ణయాలు

**టీటీడీ పాలకమండలి నిర్ణయాలు వెల్లడించిన ఛైర్మన్ బీఆర్ నాయుడు - మతమార్పిడుల కట్టడికి శ్రీవాణి ట్రస్టు నిధులతో ఆలయాలు నిర్మిస్తామని వెల్లడి**

తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. తిరుమల అన్నమయ్య భవన్?లో మంగళవారం ఛైర్మన్ అధ్యక్షతన టీటీడీ పాలక మండలి సమావేశం జరిగింది. అనంతరం ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్?తో కలిసి ఛైర్మన్ బీఆర్? నాయుడు మీడియాకు వెల్లడించారు మతమార్పిడులను అరికట్టడమే లక్ష్యం: దళితవాడల్లో వెయ్యి ఆలయాలను నిర్మించేందుకు తీర్మానించినట్లు బీఆర్? నాయుడు తెలిపారు. ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గంలో కనీసం ఆరు ఆలయాలు నిర్మించాలని నిర్ణయించామన్నారు. ఈ ఆలయాల నిర్మాణానికి శ్రీవాణి ట్రస్టు నిధులను వినియోగించి, మతమార్పిడులను అరికట్టడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని చెప్పారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై విస్తృతంగా చర్చించామని ఛైర్మన్ తెలిపారు. ఈనెల 23న అంకురార్పణ, 24న మీనలగ్నంలో ధ్వజారోహణ జరగనుంది. 24 నుంచి అక్టోబర్ 2 వరకు ఉత్సవాలు కొనసాగుతాయని ఆయన వివరించారు. భక్తుల సౌకర్యార్థం విస్తృతంగా ఏర్పాట్లు చేపడుతున్నామని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దంపతులు 24న స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారని ప్రకటించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పటిష్ఠ ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. సెప్టెంబరు 25వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు పీఏసీ- 5 వెంకటాద్రి నిలయాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు. అదేవిధంగా 2026వ సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్లు, డైరీలను ఆవిష్కరిస్తారని తెలిపారు. బ్రహ్మోత్సవాల సమయంలో భక్తుల రద్దీని క్రమబద్ధీకరించడానికి ప్రత్యేక చర్యలు చేపట్టనున్నారు. ముఖ్యంగా గరుడసేవ రోజున మూడు లక్షల మందికి పైగా భక్తులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. తిరుమలలోని రద్దీ ప్రాంతాల్లో అదనపు సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని, బ్రహ్మోత్సవాలలో చిన్న పిల్లలు తప్పిపోకుండా జియో ట్యాగింగ్ విధానం అమలు చేస్తున్నామని చెప్పారు. బ్రహ్మోత్సవాల చిత్రీకరణ కోసం ఒక ముంబయి సంస్థ ముందుకొచ్చి ఉచితంగా ఈ సేవ చేయనున్నట్లు తెలిపారు. అలాగే భక్తుల రద్దీపై ఎప్పటికప్పుడు శాటిలైట్ పిక్చర్లు తీసుకుని క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలను తొలిసారి ఇస్రో పరిశీలించబోతోందని వెల్లడించారు. ఈ ఏడాది బ్రహ్మోత్సవాలకు ఇస్రో సహకారంతో శాట్?లైట్ ఆధారంగా భక్తుల సంఖ్యను లెక్కించేందుకు చర్యలు చేపట్టామన్నారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో



పది రోజులపాటు సిఫార్సు లేఖలపై వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 23వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు దివ్యాంగులు, వయోవృద్ధులు, ఎన్ఆర్ఐ, చిన్నపిల్లల తల్లిదండ్రులకు ప్రత్యేక దర్శనాలను రద్దు చేశామని, బ్రేక్ దర్శనాలు కేవలం ప్రోటోకాల్ ప్రముఖులకు మాత్రమే పరిమితం చేశామని వెల్లడించారు. ప్రతి రోజు 8 లక్షల లడ్డూలను అందు బాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. ఈ నెల 28న గరుడ సేవ సందర్భంగా 27వ తేదీ రాత్రి 9 గంటల నుంచి 29వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు తిరుమలకు ద్విచక్ర వాహనాల రాకపోకలను రద్దు చేస్తున్నామన్నారు. అదేవిధంగా, అలిపిరి, శ్రీవారి మెట్టు నడక దారులు 28వ తేదీన రోజంతా తెరిచే ఉంటాయని వెల్లడించారు. నిరాధార ఆరోపణలు చేస్తే క్రిమినల్ కేసులు: అంతేకాకుండా, టీటీడీపై నిరాధార ఆరోపణలు చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. టీటీడీ ప్రతిష్ఠ దెబ్బతీయాలని ప్రయత్నించే ఎవరైనా ఉంటే, వారిని జైలుకు పంపించే విధంగా చర్యలు తీసుకుంటామని ఛైర్మన్ స్పష్టం చేశారు. మొత్తంగా ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు భక్తుల సౌకర్యం, మత పరిరక్షణ, టీటీడీ ప్రతిష్ఠను కాపాడే దిశగా కీలకంగా నిలవనున్నాయి.

# సంపాదకీయం

## తగ్గింపులు సరే, క్షమాపణలు ఏవీ

కేంద్ర ప్రభుత్వానికి తుదకు వివేకోదయమయింది. ఈ సెప్టెంబర్ 3న ప్రభుత్వం విస్తృత శ్రేణి వస్తువులు, సేవలపై పన్ను (గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్) రేట్లను హేతుబద్ధీకరించి, తగ్గించింది. శుభం. జీఎస్టీ ఇప్పుడు 'గుడ్ అండ్ సింపుల్ ట్యాక్స్' భావన (కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధించే అనేకానేక పరోక్ష పన్నులను ఒకే ఒక పన్నుగా సమైక్యపరచడం)కు సన్నిహితంగా ఉన్నది, సందేహం లేదు. పలువురు రాజకీయవేత్తలు, ఎంతో మంది వ్యాపారవేత్తలు, వివిధ సంస్థలు, (నాతో సహా) వ్యక్తులు ఎందరో వస్తు సేవల పన్ను అనేది గుడ్ అండ్ సింపుల్ ట్యాక్స్ వలే ఉండాలని ఎనిమిదేళ్లుగా వాదిస్తూ వస్తున్నారు. ఆగస్టు 2016లో రాజ్యాంగ (122వ సవరణ) బిల్లుపై పార్లమెంటులో చర్చ జరిగినప్పుడు రాజ్యసభలో నేను ఆ చర్చలో పాల్గొన్నాను. ఆనాటి నా ప్రసంగంలోని కొన్ని భాగాలను ఉటంకించడం అప్రస్తుతం కాదు. నేను ఇలా అన్నాను: "వస్తు సేవల పన్నును అమలుపరచాలన్న ప్రభుత్వ సంకల్పాన్ని తొలుత అధికారికంగా ప్రకటించింది డాక్టర్ మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వమేనన్న వాస్తవాన్ని ఆర్థికమంత్రి అంగీకరించినందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. 28, ఫిబ్రవరి 2005న ఆర్థికమంత్రి బడ్జెట్ ప్రసంగంలో జీఎస్టీని తొలిసారి ప్రకటించారు. వస్తుసేవల పన్నులో నాలుగు ప్రధాన అంశాలు ఉన్నాయి....." "122వ రాజ్యాంగ సవరణ బిల్లులోని చాలా ముఖ్యమైన విషయాన్ని తరచి చూడదలుచుకున్నాను. మనం పరోక్ష పన్ను గురించి వ్యవహరిస్తున్నామన్న విషయాన్ని దయచేసి మరచిపోవద్దు. పరోక్ష పన్ను అనేది నిర్వచనం రీత్యా ఒక తిరోగామి పన్ను (పన్ను మొదట్లో చెల్లించేది ఒకడు. అంతిమంగా దాని భారాన్ని భరించేది మరొకడు అయినప్పుడు ఆ పన్నును పరోక్ష పన్ను అంటారు). ఏ పరోక్ష పన్ను అయినా ధనికులు, పేదలు ఒకే రీతిలో చెల్లించేదిగా ఉంటుంది.... ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు నివేదిక ఇలా పేర్కొంది: 'అధికాదాయమున్న దేశాలలో సగటు జీఎస్టీ రేటు 16.8 శాతం. భారత్ లాంటి మార్కెట్ ఆధారిత ఆర్థిక వ్యవస్థగా ఇప్పుడిప్పుడే ఆవిర్భవిస్తున్న భారత్ లాంటి దేశాలలో సగటు జీఎస్టీ రేటు 14.1 శాతం'. ప్రపంచ వ్యాప్తంగా 190కు పైగా దేశాలలో జీఎస్టీ అనేది ఏదో ఒక రూపంలో ఉన్నది. అది సగటున 14.1 శాతం%-%16.8 శాతం మధ్య ఉన్నది...." "పన్నురేట్లను మనం తక్కువగా ఉంచవలసిన అవసరమున్నది. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వాల ప్రస్తుత ఆదాయాలను పరిరక్షించి తీరాలి... 'రెవెన్యూ తటస్థ రేటు' (రెవెన్యూ న్యూట్రల్ రేట్ %-% జీఎస్టీ వ్యవస్థలో సంస్కరణ తరువాత ప్రభుత్వం సేకరించే మొత్తం పన్ను ఆదాయం మునుపటిలాగే ఉండేందుకు దోహదం చేసే ప్రామాణిక పన్ను రేటు)ను కనుగొనడం ద్వారా ప్రభుత్వాల ప్రస్తుత ఆదాయాలను కాపాడాలి... ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులతో సహా ఆర్థిక నిపుణులతో సంప్రతింపులు, సమాలోచనలతో రెవెన్యూ తటస్థ రేటు 15 నుంచి 15.5 శాతంగా ఉండాలనే నిర్ణయానికి వచ్చారు. దరిమిలా ప్రామాణిక పన్నురేటు 18శాతంగా ఉండాలని సూచించారు. ప్రధాన ఆర్థిక సలహాదారు నివేదిక నుంచి గ్రహించే కాంగ్రెస్ పార్టీ ఆ ప్రామాణిక పన్ను రేటు 18 శాతం ఉండాలని కోరిందని నేను మళ్లీ చెప్పుతున్నాను..." "ప్రజల శ్రేయస్సు కోసం వారి తరఫున ఎవరో ఒకరు మాట్లాడాలి కదా. ప్రజల పేరిట నేను అడుగుతున్నాను: మీ ప్రభుత్వ ప్రధాన సలహాదారు సిఫారసు చేసిన రేటునే అమలుపరచండి. ప్రామాణిక పన్ను రేటు 18 శాతం మించకుండా చూడండి... ప్రామాణిక పన్ను రేటు 18 శాతంగా ఉంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయాలు పరిరక్షించబడతాయని ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు తన నివేదికలో సుసంగతంగా వాదించారు. అది ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచుతుంది. పన్ను చెల్లింపు ఎగవేతలను నివారిస్తుంది. దేశ ప్రజలందరికీ అంగీకారయోగ్యంగా ఉంటుంది. వస్తువులు, సేవలపై మీరు 24 నుంచి 26 శాతం పన్ను వసూలు చేయదలుచుకుంటే అసలు జీఎస్టీ బిల్లు తీసుకురావడమెందుకు?...." "అంతిమంగా ఒక పన్ను బిల్లులో పన్నురేటు ఎంత అనేది స్పష్టంగా పేర్కొనాలి. 70 శాతానికి పైగా వస్తువులు, సేవలకు వర్తించే జీఎస్టీ రేటు ఎట్టి పరిస్థితులలోను 18 శాతానికి మించకూడదని మా పార్టీ తరఫున, నా తరఫున గట్టిగా, స్పష్టంగా కోరుతున్నాను. అలాగే తక్కువ జీఎస్టీ రేటు, డీ మెరిట్ రేటు (వినియోగదారుల ఆరోగ్యానికి హానికరమైన, ప్రతికూల సామాజిక పరిణామాలకు కారణమయ్యే పొగాకు ఉత్పత్తులు, చక్కెర పానీయాలు మొదలైన వాటి వాడకాన్ని నిరుత్సాహపరిచేందుకు సదరు సరుకులపై ప్రభుత్వం విధించే ప్రత్యేక పన్ను రేటు)ను ఆ 18 శాతం ప్రామాణిక రేటు ప్రాతిపదికన నిర్ణయించాలి".

## విద్వేషాలను పెంచే హత్య




ఆయనేమీ అమెరికా ప్రభుత్వంలో కీలక పదవి నిర్వహిస్తున్నవాడు కాదు. కనీసం రాజకీయ నాయకుడు కూడా కాదు. కానీ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు సైద్ధాంతిక ఉపకరణాలు అందిస్తున్నవారిలో... 'అమెరికాను మళ్లీ మహోత్కృష్టంగా మారుద్దాం' (మాగా) ఉద్యమానికి తోడ్పడుతున్నవారిలో అతి ముఖ్యుడు. మూడు పదుల వయసు లోని మితవాద క్రియాశీల కార్యకర్త చార్లీ కిర్క్‌ను యూటా వ్యాలీ విశ్వవిద్యాలయంలో బుధవారం దుండగుడు కాల్చి చంపిన వైనం ఇప్పుడు అమెరికాను ఊపిరాడకుండా చేస్తోంది. ప్రముఖులను, ఉన్న పదవుల్లోని వారినీ భౌతికంగా నిర్మూలించాలని చూసే సంస్కృతి అమెరికాకు కొత్తగాదు. కానీ ఈమధ్య అది పెరిగింది. ట్రంప్ ఎన్నికల ప్రచార సభల్లో ఆయనపై రెండుసార్లు హత్యాయత్నాలు జరిగాయి. మిన్నెసోటా ప్రతినిధుల సభ స్పీకర్ ఎమెరిటా మెలిసానూ, ఆమె భర్తనూ ఇటీవలే కాల్చి చంపారు. అమెరికాలో తుపాకుల పరిశ్రమ పలుకుబడి అధికం. తుపాకి సంస్కృతిని రద్దుచేయటం మాట అటుంచి, కనీసం పరిమితులు విధించాలని చూసినా తీవ్ర వ్యతిరేకత వస్తుంది. తుపాకి కలిగివుండటం పౌరుల హక్కని, దాన్ని రద్దు చేయటమంటే జీవించే హక్కును కాలరాయటమేనని వాదిస్తారు. రిపబ్లికన్ పార్టీలో ఇలాంటివారు ఎక్కువున్నా, డెమాక్రటిక్ పార్టీలో కూడా తక్కువేం లేరు. కిర్క్ తుపాకులకు అనుకూలం. దానిపై ఒక విద్యార్థి ప్రశ్నకు జవాబు చెబుతుండగానే ఆయన హత్యకు గురయ్యారు. అమెరికాలోనే కాదు... ప్రపంచ వ్యాప్తంగా అసహనం పెరిగింది. ఒక అంశంపై వాదం, ప్రతివాదం సంస్కృతి కనుమరుగవుతోంది. వినాలన్న యోచన లేదు. ఉన్నా వాదనకు జవాబు చెప్పలేక, అతనికి/ఆమెకు దురుద్దేశాలు అంటగట్టడం, అభాండాలేయటం, దౌర్జన్యానికి దిగటం పెరిగింది. ఏకీభవించకున్నా ఆ వాదనను గౌరవించాలన్న స్పృహ కొరవడింది. ఒక విశ్వాసాన్ని కలిగివున్న వ్యక్తిని హతమార్చినంత మాత్రాన ఆ విశ్వాసాన్ని నిర్మూలించటం అసాధ్యం. కానీ దురదృష్టవశాత్తూ దీన్ని నమ్ముకునే ధోరణి ప్రబలుతోంది. కిర్క్ డ్రాపౌట్ అన్న మాటేగానీ అసాధారణ ప్రతిభావంతుడు. కేవలం 18 యేళ్ల వయసులోనే 'టర్నింగ్ పాయింట్ యూఎస్ఏ' సంస్థ నెలకొల్పి తన మితవాద భావాలను బలంగా చెప్పగలిగే ఉపన్యాసకుడిగా రూపొందాడు. ఖజానా బాధ్యతాయుత నిర్వహణ, స్వేచ్ఛాయుత మార్కెట్లు, పరిమిత పాలనా వ్యవస్థ తదితర అంశాలపై విద్యాసంస్థల్లో ఉపన్యాసాలిచ్చాడు. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడైనప్పుడే 22 ఏళ్ల వయసులో 'మాగా' ఉద్యమానికి అంకితమై పనిచేశాడు. విద్యార్థులు అధిక సంఖ్యలో ఓటర్లుగా నమోదై రిపబ్లికన్లకు ఓటేయటం వెనక కిర్క్ కృషిని గురించి చెబుతారు. అరిజోనా వంటి డెమాక్రటిక్ ప్రభావిత ప్రాంతం రిపబ్లికన్ల వైపు మొగ్గటంలో అతనిపాత్ర ప్రధానమైనది. మహిళలు, గర్భస్రావాలు, ట్రాన్స్‌జెండర్లు తదితర అంశాల్లోఅతని వైఖరిని చాలామంది జీర్ణించుకోలేరు. జాతి, మత, వర్ణ, లింగ వివక్షను నిషేధించే 1964 నాటి పౌర హక్కుల చట్టం పెద్ద తప్పిదమని కిర్క్ భావన. భారతీయులకు కిర్క్ తీవ్ర వ్యతిరేకి. 'శ్వేత జాతీయులకు ఉద్యోగాలు రావాలి... మీరంతా ఖాళీ చేసి పొండి' అని పిలుపునిచ్చాడు. తన భావాలపై ప్రశ్నించవచ్చంటూ కాలేజీలు, వర్సిటీల సందర్శన మొదలు పెట్టాడు. ఆ భావాలను పూర్వపక్షం చేస్తే అతని వాదన బలహీనపడుతుంది. కానీ భౌతిక దాడికి దిగటం వల్ల కిర్క్ భావాల బలం పెరుగుతుంది. ఈ మరణం ఎలాంటి పర్యవసానాలకు దారితీస్తుందో సామాజిక మాధ్యమాల్లోని వ్యాఖ్యలే చెబుతాయి. 'మనది యుద్ధం. కిర్క్ నేలకొరిగిన యుద్ధ వీరుడు. వ్యక్తిగత భేదాలు పక్కనబెట్టి ఒక్కటై పోరాడాలి' అని మితవాద వ్యూహకర్త స్టీవ్ బేనన్ పిలుపునిచ్చారు. 'మనల్ని ప్రశాంతంగా బతకనీయకపోతే మనకున్న ప్రత్యామ్నాయాలు రెండే%-% పోరాడటం లేదా మరణించటం' అని ఎలాన్ మస్క్ అన్నారు. 'వామపక్షవాదులారా... మనం సంభాషించుకుందాం లేదా యుద్ధానికి దిగుదాం. మీ నుంచి మరో బుల్లెట్ బయటికొస్తే ఇక ఆఎంపిక మిగలదు' అని నటుడు జేమ్స్ వుడ్స్ హెచ్చరించారు. ఏదేమైనా ఈ వాతావరణంలో అక్కడివారే కాదు... వలసపోయినవారూ అప్రమత్తంగా ఉండక తప్పదు.

## కోయల జీవన గళం

ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆదివాసీలు ఏ భాషలో పాట పాడినా... మనకు వినిపించే వారి తొలి మాట 'రేలా'. ఆదివాసీలలో ఒక తెగ అయిన కోయ గిరిజనుల సంప్రదాయ పాటలను రేల పాటలు అంటారు. రేల అంటే జలరేలా అని నిగూడార్థం.

### రాజు ప్రాణం నిలిపిన కోయ వైద్యం

### చాకిరీలన్నీ మావే.. అయినా సొంత ఇల్లే ఉండదు



రేల పాట ఏవిధంగా పుట్టుకొచ్చిందంటే... పూర్వం ఒకానొక ప్రాంతానికి రాజుగా 'నాగేంద్రుడు' ఉండేవాడు. అతని వీపు మీద రాచపుండు (క్యాన్సర్ పుండు) పుట్టింది. రాజు గొప్ప గొప్ప వైద్యులను పిలిపించుకొని వైద్యం చేయించుకున్నప్పటికీ ఫలితం శూన్యం. ఈ బాధ నుండి విముక్తి చేసేవారి కోసం దేశం అంతటా గాలించి, వైద్యులను తీసుకురావాలని భటులను రాజు ఆదేశించారు. వారు కోయజాతులు ఉన్న దట్టమైన అటవీ ప్రాంతానికి వెళ్లారు. కోయలను కలిసి తాము వచ్చిన విషయం తెలిపారు. ఆ పుండుకు మందు మాకు తెలుసునని కోయలు చెప్పారు. దయచేసి తమ రాజుగారి తీవ్రమైన పుండు బాధనుండి విముక్తుడిని చేయవలసిందిగా ప్రాధేయపడ్డారు భటులు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం కోయ జాతుల వారి సహజ గుణం. సుగుణం కూడా.

### న్యాయవాద విద్య... భవిష్యత్తుకు బాట!

### ప్రాణాలు పోసిన రేల జలధార

ఏడు రోజుల్లోనే ఆ రాచపుండు బాధ నుండి సంపూర్ణమైన విముక్తిని పొందాడు రాజు తనను బాధనుండి విముక్తున్ని చేసినందుకు బహుమతిగా "నా రాజ్యంలో సగం భాగం తీసుకోవాలని కోరగా.. వారు రాజ్యాలు, భూములు, ధనధాన్యాలు ఏవీ వద్దని రాజ సన్నిధిలో ఉన్న సంగీత మేళవాయిద్యాలు, సన్నాయిలు ఇస్తే చాలని అడిగి తీసుకెళ్లారు. ఆ రాజ్యం నుండి తమ ప్రాంతములకు కోయవారు పయనమయ్యారు. మార్గమధ్యలో వారికి బాగా దాహం వేసింది. ఇక నీరు లేకపోతే బ్రతకలేని పరిస్థితికి వస్తారు. అందరిలో ఒక పెద్దాయన కంటికి ఒక నీటి జల కనిపించింది. తన దాహాన్ని తీర్చుకొని వెంటనే ఆకుడొప్పలలో నీరు తీసుకొని కోయల దగ్గరకు వెళ్ళి కొంచెం కొంచెం దాహాన్ని తీరుస్తాడు. అక్కడి నుండి నెమ్మదిగా అందరూ ఆ నీటి జల (ధార) కాడికి చేరుకొని పూర్తిగా దాహాన్ని తీర్చుకొని సేదతీరుతారు.


### పారదర్శకంగా పోటీ పరీక్షలు నిర్వహించాలి!

### రేలా రేరేల రేలా రేలా..

ఈరోజు మనమందరం బతకగలిగామంటే ఈ జలనీరే కారణం. ఈ నీటి జల ఎక్కడి నుండి వచ్చింది చూద్దామని ఒకరివెంట ఒకరు నీటి జలను వెతుక్కుంటూ.. పై ప్రాంతానికి పయనించారు. అక్కడ ఒక 'రేల' వృక్షం కనబడింది. దాని వేర్ల క్రింది నుండి 'జల' ప్రవహించడం గమనించారు. మనందరికీ పునర్జన్మనిచ్చింది ఈ రేలచెట్టు అని గుర్తించారు. రేల చెట్టు క్రింది నుండి వచ్చిన నీటి జల ఇదేనని ఆనందంతో "రేలా రేరేల రేలా రేలా..... జల రేల" అని పాట పాడుతూ తమ ప్రాంతానికి చేరుకుంటారు కోయవారు. అందుకే కోయవారికి పునర్జన్మనిచ్చి తమ జీవితాలకు వెన్నెల కాంతులు ప్రసాదించిన రేలచెట్టును, దాని నుండి వచ్చిన నీటి జలను పొగుడుతూ, నాట్యం చేస్తూ రేల పాట పాడుతుంటారు. ఇప్పటికీ రేల చెట్టు వున్నచోట నీటిజల ఉండటం శాస్త్రీయత కూడా. అందుకే ఈ పాట కోయవారి సంప్రదాయ జాతి గీతంగా మారింది. ఈ రేల గీతం నేటి వరకు అందరి నోటా జానపదంగా వినిపిస్తుంటుంది.

## ఆధారాల్లేని అవినీతి

కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తన 665 పేజీల నివేదికలో ఎక్కడా ఫలానా వాళ్లు ఇంత లంచం ఇవ్వడం వల్ల ప్రాజెక్టు డిజైన్ మార్చేశారని గాని, ఇంత డబ్బు చేతులు మారడం వల్ల ప్రాజెక్టులో నాణ్యత లోపించిందని గాని, కాంగ్రెస్ ఆరోపిస్తున్నట్టుగా కేసీఆర్ రూ.లక్ష కోట్ల అవినీతికి పాల్పడి



ప్రాజెక్టును నిర్వీర్యం చేశారని గాని ప్రస్తావించలేదు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు రీడిజైనింగ్‌లో బ్యారేజీల నిర్మాణ స్థలం మారిందని, ప్రాజెక్టు మెయింటెనెన్స్ లోపాలు ఉన్నాయని, ఫలితంగా మేడిగడ్డలో పిల్లర్ కుంగిందని, మరో రెండు బ్యారేజీల్లో సీపేజీలు వచ్చాయని తెలిపింది. అంతేతప్ప అవినీతికి సంబంధించిన ప్రస్తావన ఎక్కడా చేయలేదు. దీంతో కాళేశ్వరంలో లేని అవినీతిని చూపించాలనుకున్న కాంగ్రెస్ పని కోడిగుడ్డు మీద ఈకలు పీకినట్లు అయింది. దీంతో కనీసం సీబీఐ అయినా ఆ లేని ఈకలు దొరకపట్టుద్దేమో అన్న ఆశతో రేవంత్‌రెడ్డి ఏకంగా తాను ఏర్పాటు చేసిన విచారణ కమిషన్ నివేదికను పక్కనపెట్టి మరీ సీబీఐకి దర్యాప్తును అప్పగించారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఏర్పడిందే కాళేశ్వరంలోని అవినీతి ఆరోపణల మీద. అలాంటి విచారణ కమిషన్ తన సుదీర్ఘ నివేదికలో ఎక్కడా అవినీతి ఆరోపణలకు ఆధారాలు చూపించలేకపోవడం ఇక్కడ ప్రధానమైన విషయం. వాస్తవానికి కమిషన్ నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టడానికి ముందు కాంగ్రెస్ నేతలంతా 'నివేదిక సారాంశం' అంటూ.. కేసీఆర్ అవినీతికి ఆధారాలు దొరికాయని, లక్ష కోట్ల అవినీతి జరిగినట్టు కమిషన్ తేల్చిందని నానా హంగామా చేశారు. తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు. తీరా కమిషన్ నివేదిక వారి చేతికి వచ్చేసరికి అసలు విషయం తెలిసి ఉంటుంది. అందుకే నివేదికపై అసెంబ్లీలో అర్ధరాత్రి చర్చ చేపట్టారు. సీబీఐ దర్యాప్తు పేరుతో కమిషన్ నివేదికను చెత్తబుట్టలో పడేశారు. నివేదికలో అవినీతికి ఆధారాలు ఎక్కడ చూపించారని బీఆర్ఎస్ అడుగుతుందన్న భయంతో మరుసటి రోజే అసెంబ్లీని నిరవధిక వాయిదా వేశారు. నీటిపారుదలరంగ నిపుణుడు వి.ప్రకాష్ ఇటీవల 'తెలంగాణ టుడే'కి ఇంటర్వ్యూ ఇచ్చారు. కమిషన్ ఎదుట విచారణకు తాను కూడా హాజరయ్యానని, కానీ తన అభిప్రాయాలను నివేదికలో ఎక్కడా పేర్కొనలేదని, ప్రాజెక్టులో లోపాలను వెతికే క్రమంలో విచారణ కమిషన్ కాళేశ్వరం అసలు లక్ష్యాలను విస్మరించిందని, కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పక్షపాత వైఖరితో వ్యవహరించి నివేదికను రూపొందించినట్టు ఉందని ఆయన వ్యాఖ్యానించారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఘోష్ కమిషన్‌ను నియమించలేదు. ఎలాగైనా, ఎక్కడో ఒక దగ్గర కాళేశ్వరంలో అవినీతి మూలాలు దొరకవచ్చేమో అన్న ఆశతో నియమించింది. 15 సార్లు దాని కాల పరిమితిని పొడిగించింది. అయినా కమిషన్ ఎక్కడా అవినీతి జరిగినట్టు ఆధారాలను పట్టుకోలేకపోయింది. లేని అవినీతిని జరిగిందని కుట్ర రాజకీయాలతో ప్రచారం చేసి ప్రజలను మోసం చేయాలని చూసిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ సమాజానికి కచ్చితంగా క్షమాపణ చెప్పాలి. కాదు.. అవినీతి జరిగినట్లు విచారణ కమిషన్ తేల్చిందని కాంగ్రెస్ నేతలు ఇంకా వాదిస్తే కమిషన్ నివేదికలో ఏ పేజీలో, ఏ పేరాలో కేసీఆర్ అవినీతికి పాల్పడ్డారని కమిషన్ పేర్కొందో చూపించాలి.

## ఎన్టీఆర్ అవార్డు గ్రహీత ఉదయ భాస్కర్ కు ఘన సన్మానం

### సుధాకర్ రియల్ ఎస్టేట్ కార్యాలయంలో సత్కారం..



అక్షర విజేత మంగళగిరి...! : ఎన్టీఆర్ అవార్డు గ్రహీత మంగళగిరి నియోజకవర్గానికి చెందిన ఉదయ భాస్కర్ కు ఘన సన్మానం మదర్ సర్వీస్ సొసైటీ మూడవ వార్షికోత్సవం సందర్భంగా జాతీయ స్థాయిలో వివిధ రంగాలలో రాణించి సేవలందించిన ప్రముఖులపై అవార్డులు అందచేత కార్యక్రమం చేపట్టారు జాతీయ స్థాయిలో జరిగిన అవార్డులో మంగళగిరి నియోజవర్గం కి చెందిన కట్టెపోగు ఉదయ భాస్కరు ఎన్టీఆర్ అవార్డుకి ఎంపిక కావడం పాఠశాలకి విధేయతమే ఈ సందర్భంగా స్థానిక మండల కార్యాలయం సమీపంలోని సుధాకర్ రియల్ ఎస్టేట్ ఫైనాన్స్ చైర్మన్ ఆధ్వర్యంలో ఉదయ భాస్కర్ ఘన సన్మానం కార్యక్రమం జరిగింది ముందుగా శాలువులతో కప్పి బొకే అందజేశారు పూలమాలతో ఘనంగా సన్మానించారు ఈ సన్మానం కార్యక్రమంలో మట్టుకోయ్య సుధాకర్ బుల్ల రవీందర్ ఎం చక్రవర్తి జర్నలిస్ట్ కె జాన్ బాబు పెరుమళ్ళ తారక్ కట్టె పోగు సోమయ్య తదితరులు పాల్గొన్నారు

## మంత్రి సత్యకుమార్ యాదవ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన :- చిల్లపల్లి



అక్షర విజేత మంగళగిరి...! : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ సారథ్యంలో వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టుతూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అధునాతన సాంకేతిక చికిత్సల ద్వారా పేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలను అందించే దిశగా కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. రాష్ట్రానికి మరియు కేంద్రానికి సుపరిచితులైన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ జన్మదినోత్సవం సందర్భంగా వారిని ఈ రోజు ఉదయం వెలగపూడి లోని రాష్ట్ర సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఏపీ మెడికల్ సర్వీసెస్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ (ఏపీఎంసీఐడీసీ) చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు ఈ సందర్భంగా, మంత్రి ని సచివాలయంలోని ఆయన.కార్యాలయంలోమర్యాదపూర్వకంగా కలిసి సన్మానిస్తూ ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించిన చిల్లపల్లి శ్రీనివాసరావు మంత్రి నేతృత్వంలో రాష్ట్ర వైద్య రంగం మరింత అభివృద్ధి చెందుతుందనే ఆశాభావాన్ని వ్యక్త పరిచారు.

## తాటిపాక జగన్నాధపురం గ్రామంలో రాగులు మీద కెపాసిటీ బిల్డింగ్ ట్రైనింగ్ కార్యక్రమం....

### డిడిఏ బుల్లిబాబు.



అక్షర విజేత కోటనందూరు. : కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం తాటిపాక జగన్నాధపురం గ్రామంలో రాగులు మీద కెపాసిటీ బిల్డింగ్ ట్రైనింగ్ కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం , పెద్దాపురం ఇంచార్జ్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ బుల్లిబాబు మాట్లాడుతూ జాతీయ భద్రత మిషన్ లో భాగంగా సామూహిక ప్రదర్శన క్షేత్రం (సిడి)- రాగి ఇందుగపల్లి , బిళ్ళనందూరు మరియు పి.కొట్టం గ్రామలలో నిర్వహించడం జరుగుతుంది. రాగి సాగు చేసే పద్ధతులు గురించి రైతులు అందరకు చెప్పడం జరిగింది . ఇప్పుడు ఉన్న పరిసితిలో రాగి అవసరం ఎంతో గాను ఉన్నది అని చెప్పారు . రాగులు పండించడం వలన రాగులకు బాగా డిమాండ్ ఉంది అని తెలియపలిచారు . ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ జగ్గ అప్పారావు , విహెచ్ఏ శ్రీను మరియు గ్రామ నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

## ఆముదాలవలస మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



అక్షర విజేత శ్రీకాకుళం : శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస నియోజకవర్గంలో ఆమదాలవలస మున్సిపాలిటీలో రవికంటి పేట గ్రామం లో శాసనసభ్యులు కూన రవికుమార్ ఈ రోజు ఆముదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని 8, 18, 19, 20, 21 వార్డుల్లో మొత్తం రూ. 74 లక్షల బీపీఎస్ / బీఆర్ఎస్ నిధులతో చేపట్టబోయే సిసి రోడ్లు మరియు డ్రెయినేజీ కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రజల అవసరాలను గుర్తించి, మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోంది. ప్రతి వార్డులో ప్రజలకు మంచి రోడ్లు, పారిశుద్ధ్య సదుపాయాలు అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. ఈ పనులు పూర్తయిన తర్వాత ప్రజలకు వార్డుల్లో రవాణ సౌకర్యం , పారిశుద్ధ్యం మెరుగవుతుంది, మురికి నీటి నిలువు సమస్యలు తలెత్తకుండా ఉంటాయి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి ముఖ్య నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ తమ్మినేని గీతా విద్యాసాగర్ తెదేపా పట్టణ అధ్యక్షుడు ఎస్.మురళి పిఎసిఎస్ చైర్మన్ మాధవి , నారాయణపురం ప్రాజెక్ట్ చైర్మన్ సనపల డిల్లేశ్వరరావు ,పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజలు అధిక సంఖ్యలోపాల్గొన్నారు.

## తప్పిపోయిన మహిళా -ఇద్దరు చిన్నారులను సురక్షితంగా కనుగొని తల్లిదండ్రులకు అప్పగింత





అక్షర విజేత మంగళగిరి...! : మంగళగిరి రూరల్ పోలీసుల కృషి ఫలించి నెలల తరబడి కనిపించకుండా పోయిన ఓ మహిళా, ఇద్దరు చిన్నారులు సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు. గుంటూరు జిల్లా పోలీసు ఉన్నతాధికారుల పర్యవేక్షణలో మంగళగిరి రూరల్ పోలీసులు ప్రత్యేక దర్యాప్తు బృందాలు ఏర్పాటు చేసి పట్టుదలతో గాలింపు జరపడం వల్ల ఈ కేసులో విజయం సాధించారు. పోలీస్ అధికారులు తెలిపిన వివరాల మేరకు గుంటూరు జిల్లా తాడికొండ మండలం కంతేరు గ్రామానికి చెందిన కట్టా లక్ష్మి అనే మహిళా ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఫిర్యాదులో ఆమె కుమార్తె అయిన తోకల తిరుపతమ్మ (వయసు 23 సంవత్సరాలు) తన ఇద్దరు పిల్లలు మోక్ష శ్రీనాథ్ (వయసు 5 సంవత్సరాలు), స్నేహ శ్రీ (వయసు 3 సంవత్సరాలు)లను తీసుకొని 2023 సంవత్సరం ఏప్రిల్ నెలలో కురగల్లు గ్రామం నుండి బయలుదేరి తిరిగి ఇంటికి రాలేదని తెలిపారు. తన భర్త సరిగా చూసుకోవడం లేదనే మనస్థాపంతో పిల్లలతో పాటు ఇంటిని వదిలి వెళ్లిపోయినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణలో దర్యాప్తు ఈ కేసు నమోదు అయిన తర్వాత జిల్లా పోలీసు అధికారి వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు నార్త్ సబ్ డివిజన్ డిఎస్పి మురళీ కృష్ణ ప్రత్యక్ష పర్యవేక్షణ వహించారు. మంగళగిరి రూరల్ సీఐ వై. శ్రీనివాసరావు, గ్రామీణ ఎస్సై చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు నేతృత్వంలో పోలీసు సిబ్బంది ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు క ప్రారంభించారు.పోలీసు బృందాలు విస్తృతంగా కృషి చేసి ఆధునిక సాంకేతిక పద్ధతులను వినియోగించారు. అనేక ప్రాంతాల్లో సమాచారం సేకరించి, అనుమానిత ప్రదేశాల్లో గాలింపు చేపట్టారు. వారి నిరంతర కృషితో చివరకు గుంటూరు జిల్లా బుడంపాడు గ్రామంలో తప్పిపోయిన తిరుపతమ్మ తన ఇద్దరు పిల్లలతో ఉన్నట్లు గుర్తించారు.

### తల్లిదండ్రుల కు అప్పగింత

సెప్టెంబరు 15వ తేదీ సాయంత్రం తిరుపతమ్మతో పాటు పిల్లలను సురక్షితంగా గుర్తించి, పోలీసు బృందాలు వారిని తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. అనంతరం మంగళవారం సెప్టెంబరు 16వ తేదీన వారిని తిరుపతమ్మ తల్లిదండ్రుల సంరక్షణలో అప్పగించారు.

### అధికారులు ప్రశంసలు

తప్పిపోయిన మహిళా, పిల్లలను సురక్షితంగా కనుగొని కేసును విజయవంతంగా ముగించిన మంగళగిరి రూరల్ పోలీసుల పనితీరును జిల్లా పోలీసులు అభినందించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ %-% "ప్రజల భద్రత, శాంతిభద్రతల కోసం పోలీసులు నిరంతరం కృషి చేస్తారు. ఎలాంటి ఫిర్యాదైనా నిర్లక్ష్యం చేయకుండా క్షుణ్ణంగా దర్యాప్తు జరిపి ప్రజలకు భరోసా కల్పిస్తాము" అని అన్నారు.ప్రజల స్పందనపోలీసుల కృషితో తమ కుటుంబ సభ్యులు సురక్షితంగా లభ్యమవడంతో గ్రామ ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు.

## ప్రజాస్వామ్య యతముగా ప్రజా మద్దతు కూడగట్టి స్థానిక ఎన్నికల్లో జయ కేతనం ఎగురవేయాలని టిడిపి శ్రేణులకు పిలుపునిచ్చిన యనమల....





అక్షర విజేత కోటనందూరు.: కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తుని మండలం టిడిపి తేటగుంట కార్యాలయముప్రజాస్వామ్యయుతంగా ప్రజ మద్దతు కూడగట్టి స్థానిక ఎన్నికల్లో జయకేతనం ఎగురవేయాలని మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు టీడీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు.పంచాయితీ, ఎంపీటీసీ , జడ్పీటీసీ ఎన్నికలకు తెలుగు దేశం పార్టీ గ్రామనాయకత్వాలను సనద్దం చేస్తున్న యనమల తొలుత మండలం స్థాయి, ఆతర్వాత గ్రామ స్థాయి,అనుబంధ కమిటీలతో సమీక్షా సమావేశాలకు శ్రీ కారం చుట్టిన యనమల ఇవాళ తొండంగి మండల నాయకులతో సమావేశమై య్యారు.సీనియర్ నేత యనమల రాజేష్ ఆధ్వర్యంలో ఈ సమావేశానికి హాజరైన మండల నాయకులకు యనమల పంచాయితీ సంగ్రామంలో అనుచరించాల్సిన భవిష్యత్ ప్రణాళికలపై వివరించారు. పంచాయితీ ఎన్నికల్లో అధికార పక్షం బాధ్యతాయుతంగా ఉండాలని,అధికారం ఉందని ఎన్నికల్లో దౌర్జన్యాలకు తెగపడితే ఉపేక్షించేది లేదని స్పష్టం చేసిన యనమల ప్రజ విశ్వాసం పొంది శత శాతం ఫలితాలు సాధించే లక్ష్యంతో ఇప్పట్నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వం సంక్షేమ ఫలాలు చేతికందుతున్న ప్రజలకు మరో వైపు ప్రభుత్వ విఫ్ యనమల దివ్య వివక్షత లేని సుపరిపాలనపై సానుకూలత ఉందన్నారు. ఇప్పుడున్న ఓట్ బ్యాంక్ ను మరింత పదిలపర్చుకోవల్సిన బాధ్యత గ్రామస్థాయి నాయకత్వాలపై ఉందని పేర్కొన్న యనమల యువనాయకత్వాన్ని ప్రొత్సహించాలన్నారు.మహిళలకు 50శాతం రిజర్వేషన్లు ఉంటాయని తదనుగుణంగా బలమైన మహిళా అభ్యర్థుల ఎంపికపై ఇప్పట్నుంచే కసరత్తు చేపట్టాలని యనమల సూచించారు.ఓట్ల గని చెక్కు చెదరకుండా చూసుకోవాలని సమిష్టి నిర్ణయాలతో ఏకాభిప్రాయం సాధించాలని కోరారు.అంతే గాని గ్రూప్ లు కట్టినా ప్రోత్సహించినా సహించేదీ లేదన్నారు.అందరూ పార్టీ లైన్ కు లోబడి పనిచేయాలని స్థానికంగా ఉన్న చిన్న చిన్న సమస్యలను సరిదిద్దుకోవాలన్న యనమల ప్రతి నాయకుడు స్థబ్ధత విడనాడి క్రియాశీలకంగా చురుకైన పాత్ర పోషించాలన్నారు.లోపాలు సరిదిద్దుకోపోతే తానే రంగంలోకి దిగుతానని స్పష్టం చేశారు. సాగర మాలకు 1200 కోట్లు పారిశ్రామికంగా తొండంగి మండలం పురోభివృద్ధి సాధిస్తుందని మండల టిడిపి నేతల సమావేశంలో యనమల పేర్కొన్నారు.కోన బంగారు కోనగా మారుతుందని అన్నవరం నుంచి కాకినాడ పోర్ట్ వరకు 1200 కోట్లతో కేంద్ర ప్రభుత్వం సాగరమాల పేరుతో బీచ్ రోడ్డు కొత్త సొగసులు అద్దుకుంటుందని వివరించిన ఆయన పారిశ్రామికంగా కోనకు మంచి ఎదుగుదల ఉంటుందన్నారు మండలాభివృద్ధికి నిధుల ధోకా లేదన్న యనమల త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కోరారు సమావేశంలో మండల టిడిపి అధ్యక్షుడు చొక్కా అప్పారావు, జిల్లా మత్స్య కార సంఘం అధ్యక్షుడు కోడా వెంకటరమణ, పంపా ప్రాజెక్టు చైర్మన్ బైరవర్జుల చందు చొక్కా కాశీ,యనమల లక్ష్మణరావు, నరహరశెట్టి సూర్య ప్రకాష్,తాటిపర్తి శ్రీను, పక్కుర్తి నూకరాజు,కొయ్యా శ్రీను,కాలిబోయిన చంద్రరావు ,కొయ్యా మల్లేష్, దూలం మురళి కృష్ణ, బంటుపల్లి అన్వేష్,కందా మురళి సంగిశెట్టి రమేష్,కేశవ్, సూరిబాబు,నేమాల బాబూరావు,వేమవరం సత్యనారాయణ,జాగు గోవిందు,నరిశే వీరాస్వామి అరిగెల నర్సింహమూర్తి, పాపయ్య రాజు,తాతీలు,బడే మంగ, చొక్కా జగన్నాధం అంగులూరి సుధాకర్, సూరిబాబు, సాధనాల నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరతపై సభ్యుల ధ్వజం

### యూరియా పంపిణీలో సరైన ప్రణాళిక లేదుని విపక్షాల ఆరోపణ





అక్షర విజేత మెంటాడ: మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు ఆధ్వర్యంలో మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సాలూరు ఏఎంసీ చైర్మన్ సూర్యనారాయణ హాజరయ్యారు. ఈ సమావేశం వాడి వేడిగా స సాగింది యూరియా కొరతపై సభ్యులు ధ్వజం . ఎన్నడూ లేని విధంగా లేవనెత్తారు. ఖరీఫ్ పంటకు యూరియా పంపిణీ సరైన ప్రణాళిక లేకపోవడంతో రైతులలో ఆందోళన నెలకొని రైతుల అసహనానికి దారి తీసిందని ఇది కచ్చితంగా అధికారుల నిర్లక్ష్యమని ప్రజా ప్రతినిధులు దుమ్మెత్తి పోసాయి. రైతులకు కావలసిన ఎరువులు సకాలంలో దొరకకపోవడం వలన, సమృద్ధిగా లేకపోవడం వలన రైతులు ఆందోళన చెందుతూ కంగారుపడుతున్నారని వైస్ ఎంపీపీ సారికి ఈశ్వరరావు, వైసిపి మండల కన్వీనర్ ఇద్దన వలస గ్రామ సర్పంచ్ రాయి పిల్లి రామారావు, మెంటాడ ఎంపీటీసీ పతివాడ కుమారి ఇతర ప్రజా ప్రతినిధులు వ్యవసాయ అధికారి గోకుల్ కృష్ణను ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ మండలంలోని ప్రతి రైతుకు వన్ బి ఆధారంగా ఒక బస్తా చొప్పున యూరియా అందుబాటులో ఉంచుతున్నామని రైతులకు ఇబ్బంది లేకుండా తగు జాగ్రత్త తీసుకుంటున్నామని సమాధానం తెలిపారు. ఏఎంసి చైర్మన్ సూర్యనారాయణ జోక్యం చేసుకుని వ్యవసాయ శాఖ చాలా కీలకమైనదని దేశానికి వెన్నెముక రైతేనని అటువంటి రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడడం అధికారుల నిర్లక్ష్యమని మరొకసారి ఈ విధంగా జరగకుండా తగు ప్రణాళిక రూపొందించుకుని పంపిణీ కార్యక్రమం చేపట్టాలని అవసరమైతే ప్రజాప్రతినిధుల సహకారం తీసుకోవాలని సూచించారు. అటు అధికారులు ఇటు ప్రజాప్రతినిధులు ఒకేసారి వ్యవసాయ అధికారిపై దూకుడు ప్రదర్శించడంతో ఈ సమావేశంలో యూరియా కొరత రేపినట్లు అయింది. అనంతరం వివిధ శాఖలపై చేసిన అభివృద్ధి పనులు చేయవలసిన వివిధ రకాల అభివృద్ధి పనులపై వాడివేడిగా చర్చ జరిగింది. అలాగే పిఆర్ జేఈ గౌతమ్ తన ప్రగతి నివేదికను వినిపించారు. మండలంలో 88 పనులను పూర్తి చేసామని వాటికి సంబంధించి కోటి పది లక్షలు బిల్లులు చేశామని, మిగతా కోటి 20 లక్షలు బిల్లులు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. అలాగే విద్యుత్ శాఖ జేఇ మండలంలో ఉన్న విద్యుత్ స్తంభాలు మరమ్మతులు గురైనకారణంగా వాటి స్థానాలలో కొత్త స్తంభాలు బిగించడం జరిగిందిని ఆయన పేర్కొన్నారు. విద్యుత్తు లో వోల్టేజ్ సమస్య ఉందని వాటికి సంబంధించి ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు విన్నవించడం జరిగిందని చెప్పారు.పోరాం, జయితి, జక్కువ, మెంటాడ, జి టి పేట గ్రామాలలో కొత్తగా ట్రాన్స్ఫార్మలను వేయడం జరిగిందని ఆయన చెప్పుకొచ్చారు. ఆయన పనితీరుపై సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. మెంటాడా పీహెచ్సీ డాక్టర్ కల్పన మాట్లాడుతూ జిల్లా వైద్యాధికారుల ఆదేశాల మేరకు స్వస్థ నారి స్వశక్త్ పరివార్ అభియాన్ లో భాగంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ రెండు వరకు ఆరోగ్యకరమైన మహిళలు"బలమైన కుటుంబాలు కార్యక్రమం కోసం శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అనంతరం రెవిన్యూ, ప్రాథమిక, వెలుగు, ఇరిగేషన్, ఉపాధి, హౌసింగ్, పశుసంవర్ధక శాఖ, పంచాయితీ తదితర శాఖలతో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు పి దుర్గ, సారిక ఈశ్వరరావు.ఎంపీడీవో ఏ భానుమూర్తి, తహశీల్దార్ అరుణకుమారి, వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు, గ్రామ సర్పంచులు రేగిడి రాంబాబు, కాపరపు పైడుపునాయుడు, కూనిబిల్లి వెంకటరమణ, రెడ్డి ఎర్నాయుడు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని వ్యక్తి చేతిలో వృద్ధుడి దారుణ హత్య



అక్షర విజేత గోపాలపట్నం:: మతిస్థిమితం లేని వ్యక్తి చేతిలో ఓ వృద్ధుడు దారుణ హత్యకు గురయ్యాడు,ఈ సంఘటన గోపాలపట్నం పోలీస్ స్టేషన్ పరిధి ఎల్లపువానిపాలెం లో ఎస్ సి కాలనీ రైల్వే ట్రాక్ దగ్గర మంగళవారం ఉదయం 12 గంటల ప్రాంతంలో చోటుచేసుకుంది,స్థానికులు అందించిన సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న గోపాలపట్నం పోలీసులు హత్యకు గురైన వృద్ధుడు ఎల్లపువానిపాలెం ప్రాంతానికి చెందిన భీశెట్టి పరదేశి(24)గా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు, మృతుడు పరదేశి ఎప్పటిలాగే గేదెలను తోలుకొని గ్రామ శివారులో గేదెలు మేపుతుండగా ఎల్లపువానిపాలెం ప్రాంతానికి చెందిన మతిస్థిమితం లేని అలమండ నితీష్ (24) సంవత్సరముల యువకుడు మృతుడి పై ఇటుకతో దాడి చేసి ముఖంను చిద్రం చేసి చంపి వేసాడు,ప్రశ్నించిన స్థానికులను కూడా చంపేస్తానని బెదిరించినట్లు సమాచారం, క్లూస్ టీం సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు,నిందితుడు ని గోపాలపట్నం పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మానవతా స్ఫూర్తి కనబరిచిన దాతలు



అక్షర విజేత,ప్యాపిలి: మండల పరిధిలోని సీతమ్మ తండా అంగన్వాడి సెంటర్లో చదువుతున్న చిన్నారులకు ఆవశ్యకమైన విద్యా సామగ్రి, ఆట వస్తువులు, ఆహార పదార్థాలను అందజేస్తూ బాలు నాయక్, భాగ్యలక్ష్మి భాయ్ దాతలు తమ కుమారుడు జన్మదిన సందర్భంగా మానవతా స్ఫూర్తి చాటుకున్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ పుష్ప మాట్లాడుతూ %-% "ప్రభుత్వం అందించే వనరులతో పాటు సమాజంలో ఉన్న మంచి మనసు గల వ్యక్తులు ముందుకు రావడం వల్ల పిల్లల విద్యా ప్రమాణాలు, ఆరోగ్య పరిరక్షణ మరింత మెరుగవుతాయి" అని పేర్కొన్నారు.తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తూ ఇలాంటి కార్యక్రమాలు పిల్లలకు పాఠశాలపై ఆసక్తి పెంచుతాయి. చదువుతో పాటు ఆటలు, పుస్తకాలు అందుకోవడం వారికి ఆనందం కలిగిస్తోంది" అని అన్నారు. గ్రామస్థులు కూడా ఈ కార్యక్రమాన్ని ప్రశంసించారు. అంగన్వాడి కేంద్రాలు పిల్లల భవిష్యత్తు పునాది కావడంతో, సమాజంలోని ప్రతి ఒక్కరు ఈ కేంద్రాల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

## డీఎస్సీలో రెండు ఉద్యోగాలు సాధించిన రైతుబిడ్డ



అక్షర విజేత,ప్యాపిలి: నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం కిందిగేరి చెందిన రైతు కుటుంబంలో పుట్టి పెరిగిన ఓ యువకుడు తన కృషి, పట్టుదలతో విశేష విజయాన్ని సాధించాడు. ఇటీవల వెలువడిన డీఎస్సీ ఫలితాల్లో ఒకేసారి రెండు పోస్టులకు ఎంపిక కావడం ద్వారా అతడు తన కుటుంబానికే కాకుండా మొత్తం మండలానికి గర్వకారణంగా నిలిచాడు. రైతు కుటుంబం కష్టాల మధ్య చదువు కళ్యాణం రాసన్న, కళ్యాణం మహాదేవి లకు జన్మించిన మొదటి సంతానం కళ్యాణం గంగాధర్ చిన్న వయస్సు నుంచే పొలాల్లో తల్లిదండ్రులకు తోడ్పడుతూ, చదువులోనూ ముందంజలోనే కొనసాగాడు. రోజువారీ కష్టాలను తట్టుకుని, ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా వెనుకడుగు వేయలేదు. ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక విద్య పూర్తి చేసిన తరువాత, ఉన్నత చదువులలోనూ ప్రతిభ చూపుతూ డీఎస్సీ లక్ష్యంగా కృషి చేశాడు. పట్టుదలతో సాధించిన విజయాలు 2015లో డిఈడీ పూర్తి చేసుకొని 2018 డీఎస్సీలో 0.4లో మిస్ అయ్యాడు. 2024 బిఈడీ పూర్తి 2025లో జరిగిన డీఎస్సీ పోటీ పరీక్షల్లో ప్రిపరేషన్ కోసం తగిన వనరులు లేకపోయినా, క్రమశిక్షణతో చదివాడు. రాత్రింబగళ్లు శ్రమించి, పుస్తకాలే తనకు స్నేహితులుగా మార్చుకున్నాడు. ఎస్.జి.టి 12వ ర్యాంక్, ఎస్.ఎ.మ్యాస్ 43 ర్యాంక్ చివరకు రెండు పోస్టులకు అర్హత సాధించడం అతని కష్టానికి నిదర్శనం.సెప్టెంబర్ 15, 2025 డీఎస్సీ ఫైనల్ సెలక్షన్ లిస్టులో మ్యాస్ కు ఎంపికయ్యాడు. "రైతు బిడ్డ అనుకున్నా, కష్టపడితే ఏ ఉన్నత స్థానాన్నైనా అందుకోవచ్చని ఈ యువకుడు నిరూపించాడు" అని అందరూ ప్రశంసలు కురిపిస్తున్నారు. యువకుడి స్పందన "నా తల్లిదండ్రుల కష్టం, ఉపాధ్యాయుల ప్రోత్సాహం, నా కృషే ఈ విజయానికి కారణం. ఇదే ప్రేరణగా తీసుకుని భవిష్యత్తులో విద్యార్థుల జీవితాల్లో మార్పు తేవాలని ఆశిస్తున్నాను" అని విజేత ఆనందాన్ని వ్యక్తం చేశాడు. ప్రేరణాత్మక గాథ రైతు కుటుంబం నుంచే పట్టుదలతో చదువుకుని ఉద్యోగ విజయాన్ని సాధించిన ఈ యువకుడు అనేకమందికి ఆదర్శంగా నిలిచాడు. ఈ విజయగాథ, గ్రామీణ యువతకు ప్రేరణనిచ్చేలా మారింది.

## పాఠశాల సరైన నిర్మాణ ప్రమాణాలను పాటించని ఎమ్మిగనూరు ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**ఇలాంటి పాఠశాలలకు పర్మిషన్లు ఇచ్చినటువంటి ఎంఈఓ ను సస్పెండ్ చేయాలి**

**డీఈవో శ్యాముల్ పాల్ కు వినతి పత్రం అందజేసిన విద్యార్థి సంఘాలు**



అక్షర విజేత ఎమ్మిగనూరు : ఎమ్మిగనూరు పట్టణంలో ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాలలు దోపిడిని అరికట్టాలని అదేవిధంగా పాఠశాలకు వత్తాసు పలుకుతున్న ఎమ్మిగనూరు ఎంఈఓ ను సస్పెండ్ చేయాలని ఈరోజు కర్నూల్ డీఈవో కి ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు ఉదయ్, శేఖర్,ఆఫ్రిద్, ఖాజా,రఘునాథ్ మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణంలో ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాలలు శ్రీరామ పాఠశాల, శారద విద్యానికేతన్,ముబారక్ పాఠశాల,నలంద విద్యాసంస్థలు,సరస్వతి విద్యానికేతన్, లిటిల్ ఫ్లవర్ ఈ పాఠశాలలే కాకుండా ఇంకా కొన్ని పాఠశాలలో 20, 30 సంవత్సరాల నుండి యాజమాన్యాలు నడుపుతున్న ఇప్పటికీ చాలా పాఠశాలలు సరైన మౌలిక వసతులు లేకపోవడం బాధాకరమని నిన్నటి రోజున కర్నూల్లో ఉన్నటువంటి కీర్తి పాఠశాలలో బిల్డింగ్ ఫిట్నెస్ లేక గోడకూలి ఒక విద్యార్థి మరణించడం మరియు పదిమంది విద్యార్థులకు తీవ్ర గాయాలు కావడం జరిగింది ఇవన్నీటికి అధికారులే వారి లంచాల కోసం కక్కుర్తి పడి సరైన పర్మిషన్లు లేకపోయినా ఉన్నట్టుగా అధికారులు సృష్టించి విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఎమ్మిగనూరులో ఉన్నట్టుంటే ప్రైవేట్ పాఠశాలల ఇన్ని సంవత్సరాలు గడుస్తున్నా వాళ్లు ఎందుకు సరైన వసతులు ఏర్పాటు చేసుకోలేకపోతున్నారు పాఠశాల యాజమాన్యాల తప్పు లేదంటే వీటిని సమర్థించే ఎంఈఓ తప్పని వారు ప్రశ్నించారు అదేవిధంగా విద్యార్థులకు ఏమి జరిగినా పర్వాలేదు మాకు మాత్రం వేలకు లక్షలు డబ్బులు కావాలని పాఠశాలల యాజమాన్యాలు ఇంత దారుణానికి ఒడి కడుతున్నారని వారు బాధను వ్యక్తం చేశారు ఇకనైనా జిల్లా అధికారులు స్పందించి ఈ ప్రతి ఒక్క పాఠశాలపై విచారణ జరిపి మౌలిక వసతులు లేనటువంటి పాఠశాలను సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో విద్యార్థి సంఘాలుగా మరిన్ని ఉద్యమాలు చేస్తాము అని వారు హెచ్చరించారు.

## పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొన్న

**జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి నాగ సరోజమ్మ. మరియు. ఎస్. మహమ్మద్ ఖాద్రి. జీరా గణేష్**



అక్షర విజేత మంత్రాలయం : మంత్రాలయం మండలం లో పొలం పిలుస్తుంది అనే కార్యక్రమం మాధవరం మరియు రచ్చుమారి గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్ర వ్యవసాయ అధికారి నాగసరోజమ్మ వారు మాట్లాడుతూ ప్రస్తుతం పత్తి పంటలో తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి రైతులకు తెలియజేయడం జరిగింది ప్రస్తుతం పొలంలో ఆగి ఉన్న వర్షపు నీటిని బయటికి పంపాలి అని అలాగే పత్తికాయ పగలడానికి పొటాషియం నైట్రిక్ 5 గ్రామ్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి అని తెలియజేసినారు సహాయ వ్యవసాయ అధికారి ఎస్ మహమ్మద్ ఖాద్రి మాట్లాడుతూ రైతులు నానో యూరియా వైపు మొగ్గు చూపాలి అని తెలియజేయడం జరిగింది అలాగే మంత్రాలయం మండలం వ్యవసాయ అధికారి జీరా గణేష్ మాట్లాడుతూ పత్తి రైతు తప్పకుండా పంట నమోదు చేసుకోవాలి అలాగే ఉల్లి వేసుకున్న ప్రతి రైతు మార్కెట్ యార్డులో ప్రభుత్వం క్వింటాం 1200 రూపాయలు కొనడం జరుగుతుంది అని రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈఓ తిరుమలరెడ్డి వి ఏ ఏ రాజేష్ విజయ్ సురేంద్ర రంజాన్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఎం ఎస్ ఎం ఇ ద్వారా ఉద్యం ఆధార్ రిజిస్ట్రేషన్ చేసుకుని రుణ అర్హత పొందండి.......








అక్షర విజేత కోటనందూరు: కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం గ్రామీణ ప్రాంతాలలో ఉన్న మహిళ వ్యాపారస్తులు ఎం ఎస్ ఎం ఇ ద్వారా ఉద్యం ఆధార్ రిజిస్ట్రేషన్ చేసుకుని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే రుణాలకు అర్హత సాధించాలని డిపిఎం విబి రాయ్, జిల్లా పరిశ్రమల కేంద్రం మేనేజర్ సందీప్ తెలియజేశారు. కాకినాడ జిల్లా, కోటనందూరు మండలం, మహిళా సమాఖ్య కార్యాలయంలో ఉద్యమ రిజిస్ట్రేషన్ కార్యక్రమం సందర్భంగా డ్వాక్రా మహిళలకు, వివోఏలకు, మహిళ వ్యాపారస్తులకు, అవగాహన కల్పించి ఆధార్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఉద్యం ఆధార్ రిజిస్ట్రేషన్ చేయించుకుంటే మహిళా వ్యాపారస్తులకు అర్హత ఉంటుందని, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మహిళలు ఈ అవకాశాన్ని చక్కగా వినియోగించుకోవాలని, వ్యాపారాలు చేసే వారికి ప్రభుత్వం అన్ని రకాల వ్యాపారాలలో, టెండర్లలో, ప్రాధాన్యత, సబ్సిడీ, రాయితీలు ఇస్తుందని, వ్యాపారస్తులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, ఆధార్ కార్డు నెంబర్ వలే ఉద్యమం ఆధార్ గుర్తింపు నెంబరు కూడా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం విజయలక్ష్మి, డిఆర్డిఏ సిబ్బంది వి లలిత, ఎన్ అనిల్ కుమార్, స్థానిక ఏపిఎం సూర్యకుమారి, సీసీలు దేవుడు, నాగలక్ష్మి, అప్పారావు మండల మహిళా సమాఖ్య ప్రెసిడెంట్ ముక్కుడుపల్లి లోవ, వివోఏలు తదితరులు పాల్గొన్నారు..

## మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ అదేశాల మేరకు టీడీపీ కార్యకర్త తల్లి కి

**భౌతికకాయానికి నివాళులు అర్పించిన మాధవరం మాజీ సర్పంచ్ ఎన్.రఘునాథ్ రెడ్డి**



అక్షర విజేత మంత్రాలయం : మంత్రాలయం మండలం మాధవరం గ్రామానికి చెందిన మాధవరం రామిరెడ్డి గారు అభిమాని ఉలువ బీమన్నా తల్లి ఉలువ నర్సమ్మ అనారోగ్యం కారణంగా నిన్న మరణించిన విషయం మాధవరం మాజీ సర్పంచ్ ఎన్. రఘునాథ్ రెడ్డి. ఆమె భౌతికకాయానికి పూలమాల వేసి నివాళిలు అర్పించారు.అనంతరం బీమన్నా కుటుంబీకులకు ధైర్యం చెపుతూ మన తెలుగుదేశం పార్టి, మరియు మన రామిరెడ్డి. కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటారని, ప్రభుత్వం నుండి కూడా సహాయం అంది ఎలా చేస్తామని భరోసానిచ్చారు ఈ కార్యక్రమంలో వైనషాప్ విజయ్,బీమారెడ్డి,నాగరాజు, రాఘప్ప మరియు రాకేష్ రెడ్డి యూత్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.

## ఒకేసారి 17 మెడికల్ కాలేజీలు తెచ్చిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి దే అంటున్న

**జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి. ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి. మహిళ రాష్ట్ర కార్యదర్శి శశికళ**

అక్షర విజేత ఎమ్మిగనూరు (ఆదోని) : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి. ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి అధ్యక్షతన ఆదోని దగ్గర మెడికల్ కాలేజీని మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన్, కోడుమూరు ఇంచార్జ్ ఆదిమూలపు సతీష్, పార్టీ పార్లమెంటు రాష్ట్ర





కార్యదర్శి కే జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్, మహిళ రాష్ట్ర కార్యదర్శి శశికళ, జిల్లా యువజన విభాగ అధ్యక్షులు ఎద్దుల శివారెడ్డి, పరిశీలించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గం ఇంచార్జ్ బుట్టా రేణుక ఆదేశాల మేరకు రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి అధ్యక్షతన ఎమ్మిగనూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదోని దగ్గర ఉన్న మెడికల్ కాలేజ్ దగ్గరకు సందర్శించడానికి బయలుదేరి వెళ్లారు. ఎస్వీ మోహన్ రెడ్డి గారు మాట్లాడుతూ ఒకేసారి 17 మెడికల్ కాలేజీలు ఆంధ్ర రాష్ట్రానికి తెచ్చిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి, దే ఇప్పటికే ఐదు మెడికల్ కాలేజీలు పూర్తిగా అయినవని మిగిలిన కాలేజీలు దాదాపు పూర్తిగా కావస్తున్నాయని ఆదోని మెడికల్ కాలేజ్ కు 400 కోట్లతో ఏర్పాటు చేశారని ఇప్పటికే 102 కోట్లు మెడికల్ కాలేజ్ కు ఖర్చుపెట్టారని, ఈ కాలేజీలు సంవత్సరానికి 150 సీట్లు ప్రకారం ఐదు సంవత్సరాలకి 750 మంది విద్యార్థులు ఇక్కడ చదవచ్చు అని,ఈ ఆదోని మెడికల్ కాలేజ్ పూర్తి ఏర్పాటయితే ఐదు నియోజకవర్గాల ప్రజలకు ఇక్కడ వైద్యం అందుతుందని ఉద్దేశంతో ఇక్కడ మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేశారని,అలాంటి కాలేజీని ఈ కూటమి ప్రభుత్వం పశు వులు దొడ్డిగా మార్చారని, ఇలాంటి కాలేజీలను ప్రైవేటీకరణ చేసి పేదల ప్రజలకు విద్య వైద్యం దూరం చేయాలనే దురుద్యోషంతో కూటమి ప్రభుత్వం చూస్తుందని, ఈ కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ జీవోను రద్దు చేసి ప్రభుత్వమే మెడికల్ కాలేజీలు కట్టించి విద్య వైద్యం పేదలకు అందించాలని లేకపోతే మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ ప్రైవేటీకరణ రద్దుచేసి ప్రభుత్వము ద్వారా పేద విద్యార్థులకు విద్య వైద్యం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా, నియోజకవర్గ మండల పట్టణ వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కౌన్సిలర్లు సర్పంచులు, వార్డ్ ఇన్చార్జిలు, ఎంపిటిసిలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## క్లెయిముల పరిష్కారం కోసం కృషి చేస్తా!


**భవన నిర్మాణ కార్మికులకు ఎమ్మెల్యే బొలిశెట్టి హామీ!**



అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం) : భవననిర్మాణ కార్మిక వెల్ఫేర్ బోర్డులో పెండింగులో ఉన్న క్లెయిముల పరిష్కారం సమస్యను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గ దృష్టికి తీసుకు వెళ్తానని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ భవన నిర్మాణ కార్మికసంఘం నాయకులకు హామీ ఇచ్చారు. శాసనసభ సమావేశాలు ఈనెల 18 వ తేదీ నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఎఐటియుసి నాయకులు మంగళవారం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ ను కలిసి వినతిపత్రం అందచేశారు. భవననిర్మాణ కార్మికుల సమస్యలను శాసనసభ్యుల దృష్టికి తీసుకు వెళ్లాలని ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంఘం ఎఐటియుసి పిలుపు ఇచ్చింది. ఆమేరకు ఏరియా తాపీ, వడ్రంగి, సెంట్రింగ్ ,రాడ్ బెండింగ్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి నాయకులు ఎమ్మెల్యేను కలిసి పెండింగులో ఉన్న క్లెయిమ్ ల సమస్యను వివరించారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సానుకూలంగా స్పందించారు. భవన నిర్మాణ కార్మిక వెల్ఫేర్ సెస్సును కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాల్సిన అవసరం ఉందని, పెండింగులో ఉన్న క్లెయిమ్ లను వెంటనే పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని శ్రీనివాస్ అభిప్రాయ పడ్డారు. శాసనసభ సమావేశాల సందర్భంగా సమస్యను ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి దృష్టికి తప్పనిసరిగా తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యేను కలిసిన యూనియన్ నాయకులు మాట్లాడుతూ పెండింగు క్లెయిమ్ లు విడుదల అవుతాయని కార్మికులు ఆశగాఎదురు చూస్తున్నారనీ , అయితే నిధుల విడుదలలో తీవ్ర జాప్యం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇదే సమస్యను గతంలో బొలిశెట్టి శాసనసభలో రెండుసార్లు ప్రస్తావించిన విషయాన్ని వారు గుర్తు చేశారు. కార్మికమంత్రి దగ్గరకు యూనియన్ నేతలను ఆయనే దగ్గరుండి తీసుకువెళ్లారని , అయితే ఇప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో కార్మికులలో అసంతృప్తి నెలకొని ఉన్నదని వారు వివరించారు. సమస్య పరిష్కారం అయ్యేవరకూ కార్మికులకు అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, భవననిర్మాణ కార్మికసంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు డి.సోమసుందర్, ఏరియా భవననిర్మాణ కార్మికసంఘం అధ్యక్షుడు దువ్వా శ్రీనివాస్, యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు అంకం భాస్కరరావు, జిల్లా నాయకులు మెండెం జేమ్స్, ఏరియా సంఘం కార్యదర్శి అత్తిలి బాబీ, కోశాధికారి కోడె సాయి బాలాజీ, యూనియన్ నాయకులు పంతం రామకృష్ణ, పెరికెల శివరామకృష్ణ, ఉప్పులూరి మధు ఉన్నారు.

## మోదీ పుట్టిన రోజు సందర్భంగా మెగా రక్తదానం.. ఒక్క రోజే 56,265 యూనిట్ల బ్లడ్ సేకరణ

ప్రధాని మోదీ పుట్టిన రోజు సందర్భంగా అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో అతిపెద్ద రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ 'నమో కే నామ్ రక్తదాన్' బ్లడ్ డొనేషన్ కార్యక్రమంలో గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు పాల్గొన్ని ప్రపంచ రికార్డు సృష్టించాయి. ఏకంగా 378 మెగా రక్తదాన శిబిరాలను నిర్వహించి, 56,265 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. దేశ చరిత్రలో ఒక నాయకుడి.. అహ్మదాబాద్, సెప్టెంబర్ 16: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 75వ వసంతంలోకి బుధవారం (సెప్టెంబర్ 17) అడుగుపెట్టనున్నారు. మోదీ పుట్టినరోజు సందర్భంగా ప్రపంచంలోనే అతిపెద్ద బ్లడ్ డొనేషన్ కార్యక్రమాన్ని గుజరాత్‌లో నిర్వహించారు. దీనిని అఖిల్ భారతీయ తేరాపంత్ యువక్ పరిషత్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో భాగంగా అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో అతిపెద్ద రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ 'నమో కే నామ్ రక్తదాన్' బ్లడ్ డొనేషన్ కార్యక్రమంలో గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు పాల్గొన్ని ప్రపంచ రికార్డు సృష్టించాయి. ఏకంగా 378 మెగా రక్తదాన శిబిరాలను నిర్వహించి, 56,265 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. దేశ చరిత్రలో ఒక నాయకుడి పుట్టినరోజు కోసం ప్రభుత్వ ఉద్యోగులు ఇంత భారీ మొత్తంలో రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించడం ఇదే తొలిసారి కావడం విశేషం. నమో కే నామ్ రక్తదాన్ మెగా రక్తదాన శిబిరాన్ని గుజరాత్ ఆరోగ్య మంత్రి, గుజరాత్ ప్రభుత్వ అధికార ప్రతినిధి హృషికేష్ పటేల్ ఈ రోజు ఉదయం ఉదయం 6 గంటలకు స్టేడియంలో ప్రారంభించారు. గుజరాత్‌లోని 378 కి పైగా వివిధ ప్రదేశాలలో ఈ డ్రైవ్ ద్వారా



మెగా రక్తదానం జరిగింది. తేరాపంత్ యువక్ పరిషత్ నుండి సుమారు 1500 మంది వాలంటీర్లు, జాతీయ సేవా పథకం నుంచి 500 మందికి పైగా వాలంటీర్లు ఈ శిబిరంలో సహాయం అందించారు. గుజరాత్ అంతటా 75కి పైగా బ్లడ్ బ్యాంకులు ఈ డ్రైవ్‌లో పాల్గొన్నాయి. ఈ డ్రైవ్‌లో 75,000 మంది కార్మికులు, 4,000 మంది బ్లడ్ బ్యాంకులు, 5,000 మంది వైద్యులు, 25,000 మంది సాంకేతిక నిపుణులు, 1 లక్ష మందికి పైగా వాలంటీర్లు, 3 లక్షలకు పైగా దాతలు పాల్గొన్నట్లు సమాచారం. రక్తదాన అమృత్ మహోత్సవ్ 2.0 లో భాగంగా తేరాపంత్ యువక్ పరిషత్ నిర్వహిస్తున్న ఈ మెగా రక్తదాన కార్యక్రమానికి 50కి పైగా సామాజిక సంస్థలు, వాణిజ్య సంస్థలు, విద్యా సంస్థలు మద్దతు తెలిపాయి. ఇటీవలి ఆపరేషన్ సింధూర్ విజయవంతం అయిన తరువాత ప్రధానమంత్రి పుట్టినరోజున మెగా రక్తదాన కార్యక్రమం ద్వారా పెద్ద సంఖ్యలో రక్తాన్ని సేకరించి, పేదలకు సహాయం చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా నేపాల్, శ్రీలంక, యుఎఇ, ఆస్ట్రేలియా, యుకెతో సహా 75 దేశాలలోనూ సుమారు 7,500 శిబిరాలను సేకరించేందుకు ప్లాన్ చేశారు. ఒకే రోజులో దాదాపు మూడు లక్షల యూనిట్ల రక్తాన్ని సేకరించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం అక్టోబర్ నెల హుండీ లెక్కింపు







అక్షర విజేత మంత్రాలయం : మంత్రాలయం పుణ్యక్షేత్రం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో అక్టోబర్ నెల రెండు లెక్కింపు చేయగా కరెన్సీ రూపాయలు 3,39,12,143/-కాయిన్స్ రూ.11, 05,000/- మొత్తం అమౌంట్.3, 50,17,143/-రూపాయలు. మరియు అదే విధంగా. గోల్డ్ 138 గ్రాములు వెండి 950 గ్రాములు. లెక్కించడం శ్రీ మఠం మేనేజర్ తెలియజేయడం జరిగింది.

## బతుకమ్మ షార్ట్ ఫిల్మ్ పోటీలు.. విజేతలకు భారీగా ప్రైజ్‌మనీ.. దరఖాస్తు, అర్హతల వివరాలివే



బతుకమ్మ పండుగ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ ఫెస్టివల్ ను ప్రజలు ఎంతో ఘనంగా జరుపుకొంటారు. త్వరలోనే ఈ బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణలోని యువ కళాకారులకు పట్టం కట్టేందుకు తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్ పేరిట పోటీలు నిర్వహించనుంది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం (మహిళలకు ఉచిత బస్సు, మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ తదితరాలు), తెలంగాణ చరిత్ర, సంస్కృతి, పండుగలు, కళారూపాలపై షార్ట్ ఫిలిమ్స్, పాటల పోటీలు ఉంటాయి. షార్ట్ ఫిలిమ్స్ నిడివి 3 నిమిషాలకు, పాటల వ్యవధి 5 నిమిషాలకు మించి ఉండకూడదు.

# బంగారం, వెండి ధరల జోరు..

# వాళ్లకు మస్త్ లాభాలు.. మీరూ ఇలా చేస్తే..



దేశంలోని యువత బంగారం కొనడం కంటే బంగారం, వెండి ఈటీఎఫ్‌లలో పెట్టుబడి పెట్టడం బెటర్ అని అనుకుంటున్నారు. అటు బంగారం, వెండి కూడా మంచి లాభాలను తెచ్చిపెడుతున్నాయి. వెండి  ఏకంగా 42శాతం వృద్ధిని నమోదు చేయగా, బంగారు %జుఖీ%లు 40శాతం వృద్ధిని సాధించాయి. గత కొంతకాలంగా బంగారం, వెండి ధరలు ఆకాశాన్నంటుతు న్నాయి. ద్రవ్యోల్బణం భయాలు, పెరుగుతున్న అప్పులు, అమెరికా ఆర్థిక వ్యవస్థ మందగించడం వంటి కారణాల వల్ల బంగారం ధరలు రికార్డు స్థాయికి చేరాయి. ఇదే సమయంలో వెండి ధరలు కూడా పైపైకి పోతున్నాయి. ఈ పరిస్థితులను ఇన్వెస్టర్స్, యువత బాగా సద్వినియోగం చేసుకుంటుంది. చాలా మంది బంగారం, వెండి ఎక్స్ఛేంజ్-ట్రేడెడ్ ఫండ్స్ వైపు మొగ్గు చూపుతున్నారు. భౌతిక బంగారానికి బదులుగా ఈటీఎఫ్‌లలో పెట్టుబడి పెట్టడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని యువత నమ్ముతున్నారు. ఈ ఏడాది ఇప్పటివరకు, బంగారం, వెండి ఈటీఎఫ్‌లు రెండూ మంచి రాబడిని అందించాయి. వెండి %జుఖీ%లు ఏకంగా 42శాతం వృద్ధిని నమోదు చేయగా, బంగారు %జుఖీ%లు 40శాతం వృద్ధిని సాధించాయి. బంగారం-వెండి ఈటీఎఫ్‌ల ప్రత్యేకతలుబంగారం, వెండి ఈటీఎఫ్‌లలో పెట్టుబడి పెట్టడం చాలా సులభం. దీనికి కేవలం డీమ్యాట్ ఖాతా ఉంటే సరిపోతుంది. అంతేకాకుండా మీరు వీటి యూనిట్లను స్టాక్ మార్కెట్లో సులభంగా కొనుగోలు చేయవచ్చు లేదా అమ్మవచ్చు. వెండి ఈటీఎఫ్‌లు బంగారు ఈటీఎఫ్‌ల కంటే కొంత తక్కువ లిక్విడిటీని కలిగి ఉన్నప్పటికీ.. దీర్ఘకాలిక పెట్టుబడికి ఇది పెద్ద సమస్య కాదు.దేనిలో పెట్టుబడి పెట్టాలి?సిల్వర్ ఈటీఎఫ్‌లు 2022లో మార్కెట్లోకి వచ్చాయి. అయితే గోల్డ్ ఈటీఎఫ్‌లు చాలా కాలంగా అందుబాటులో ఉన్నాయి. ఈ రెండింటిలోని అంతర్లీన ఆస్తులు బులియన్ కాబట్టి, మీరు మీ ప్రాధాన్యతలను బట్టి దేనిలోనైనా పెట్టుబడి పెట్టవచ్చు. వీటి రాబడి అంతర్జాతీయ మార్కెట్లో బంగారం, వెండి ధరల పనితీరుపై ఆధారపడి ఉంటుంది. మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ నివేదిక ప్రకారం.. వచ్చే ఏడాది నాటికి వెండి ధర కిలోకు రూ.1.5 లక్షలకు చేరుకునే అవకాశం ఉంది. అదేవిధంగా బంగారం కూడా మంచి వృద్ధిని సాధిస్తుందని అంచనాలు ఉన్నాయి. మీరు మీ పెట్టుబడి లక్ష్యాలకు అనుగుణంగా ఈ రెండింటిలో దేనినైనా ఎంచుకోవచ్చు. బంగారం, వెండిపై పెట్టుబడులు పెట్టాలనుకునే వారికి ఈటీఎఫ్‌లు ఒక మంచి అవకాశాన్ని అందిస్తున్నాయి.

# పండగల సీజన్ వచ్చేస్తోంది.. మరి బంగారం ధర తగ్గుతుందా? నిపుణులు ఏం చెబుతున్నారు..



భారతదేశంలో బంగారం ధరలు ఇటీవల రికార్డు స్థాయికి చేరుకున్నాయి. పండగల సీజన్ దగ్గరపడుతున్నా డిమాండ్ తగ్గలేదు. ప్రపంచ ఆర్థిక అనిశ్చితి, సాంప్రదాయ కొనుగోలు విధానాలు దీనికి కారణమని నిపుణులు చెబుతున్నారు. భవిష్యత్తు లో ధరలు మరింత పెరగవచ్చని కొందరు అంచనా వేస్తున్నారు.భారత్‌లో బంగారం ధరలు ఇటీవల ఆల్ టైమ్ రికార్డ్‌కు చేరుకున్నాయి. పండుగలు, వివాహాల సీజన్ దగ్గర పడుతున్న కొద్దీ, ధర విపరీతంగా పెరిగినా డిమాండ్ మాత్రం స్థిరంగానే ఉంటుందని పరిశ్రమ నిపుణులు భావిస్తున్నారు. బంగారం ధర ఇంతలా పెరిగేందుకు ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక అనిశ్చితి, సాంప్రదాయ కొనుగోళ్ల విధానాలే కారణం అని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.ఆస్పెక్ట్ బులియన్ అండ్ రిఫైనరీ %జజూ% దర్శన్ దేశాయ్ మాట్లాడుతూ.. ప్రపంచ ఆర్థిక ధోరణులు ధరల పెరుగుదలకు మద్దతు ఇస్తున్నాయి అని అన్నారు. ఇండియన్ బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ (%×దీజీూ%) వైస్ ప్రెసిడెంట్, ఆస్పెక్ట్ గ్లోబల్ వెంచర్స్ ఎగ్జిక్యూటివ్ చైర్‌పర్సన్ అక్ష కాంబోజ్ మాట్లాడుతూ.. ప్రపంచ ఆర్థిక అనిశ్చితి, బలమైన పెట్టుబడిదారుల కోరిక, %ఖూ% ద్రవ్య విధానం సడలింపు అంచనాల కారణంగా బంగారం ఇటీవల ఆల్ టైమ్ గరిష్టాలను తాకిందని అన్నారు. అయితే ఇప్పట్లో ధరలు తగ్గడం కష్టం, కాబట్టి ధర తగ్గుదల కోసం వేచి ఉండటం కంటే కొనుగోలు వ్యూహం సురక్షితం అని అన్నారు.అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధర ప్రస్తుతం ఔన్సుకు 3,650 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ప్రపంచ ఆర్థిక సంస్థల అంచనాలు భవిష్యత్ ధరలకు విస్తృత స్పెక్ట్రమ్‌ను సూచిస్తున్నాయి. బ్యాంక్ ఆఫ్ అమెరికా ఔన్సుకు 3,650 డాలర్లు, సిటీగ్రూప్ ఔన్సుకు 4,000 డాలర్లు, గోల్డ్‌మన్ సాచ్స్ ఔన్సుకు 5,000 డారల్లు, స్విస్ ఆసియా 2032 నాటికి ఔన్సుకు 8,000%-%12,000 డాలర్లుగా అంచనా వేస్తున్నాయి. క్యాపిటల్ లీగ్ భాగస్వామి రాజుల్ కొఠారి బంగారం ధరల పెరుగుదల కొనసాగే అవకాశం ఉందని అన్నారు. భౌగోళిక రాజకీయ లేదా ద్రవ్యోల్బణ ఆందోళనలు తీవ్రమైతే ఔన్సుకు 3,700%-%3,800 డాలర్లకు పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. అయితే స్వల్పకాలిక సాంకేతిక నిపుణులు మాత్రం భిన్నంగా చెబుతున్నారు. 2%-%5 శాతం ధర తగ్గే ఛాన్స్ ఉందని అంటున్నారు. ధరలను తాత్కాలికంగా ఔన్సుకు 3,500%-%3,600 పరిధిలోకి వస్తాయని అన్నారు. రిటైల్ పెట్టుబడిదారుల కోసం కొనుగోలు వ్యూహం నిపుణులు రికార్డు గరిష్ట స్థాయిలలో ఒకేసారి కొనుగోళ్లు చేయడం కంటే అస్థిరమైన కొనుగోలు వ్యూహాన్ని సిఫార్సు చేస్తున్నారు.

## ఫ్యాన్సీ నంబర్ క్రేజే వేరప్పా..

## ఒక్క రోజులో రూ.64 లక్షల ఆదాయం! ఒక్క నంబర్ రూ.25 లక్షలు

తెలంగాణలో ఫ్యాన్సీ వాహన రిజిస్ట్రేషన్ నంబర్లకు ఉన్న డిమాండ్‌ను చూపిస్తూ, ఖైరతాబాద్ %=ూ% వేలంలో రూ.63,77,361 ఆదాయం సమకూరింది. హెటెరో డ్రగ్స్ రూ.25,50,200 చెల్లించి %ు+09జీ% 9999 నంబర్‌ను దక్కించుకుంది. ఇతర సంస్థలు, వ్యక్తులు కూడా లక్షల్లో ఖర్చు చేసి ప్రత్యేక నంబర్లను కొనుగోలు చేశారు. ఫ్యాన్సీ నంబర్ క్రేజే వేరప్పా.. ఒక్క రోజులో రూ.64 లక్షల ఆదాయం! ఒక్క నంబర్ రూ.25 లక్షలువాహనాల రిజిస్ట్రేషన్ నంబర్లలో ఫ్యాన్సీ నంబర్లకు ఉండే క్రేజ్ గురించి తెలిసిందే. కొంతమంది లక్కీ నంబర్ల కోసం, మరి కొంతమంది సీరియల్ నంబర్ల కోసం ఎంతైనా ఖర్చు పెడుతూ ఉంటారు. లక్షలు పెట్టి కొన్న తమ వాహనానికి అంతే స్పెషల్ నంబర్ ఉండాలని అనుకుంటారు. వాహనదారుల్లో ఉండే ఈ క్రేజ్‌ను ప్రభుత్వం క్యాష్ చేసుకుంటుంది కూడా. ఈ క్రమంలోనే సెప్టెంబర్ 12న ఖైరతాబాద్ రవాణా కార్యాలయంలో ఫ్యాన్సీ వాహన రిజిస్ట్రేషన్ నంబర్ వేలం నిర్వహించారు. ఈ వేలంలో చాలా మంది పోటాపోటీగా పాల్గొన్నారు. ప్రత్యేక రిజిస్ట్రేషన్ నంబర్ల అమ్మకం ద్వారా వేలం పాటలో ఒక్క రోజులోనే మొత్తం రూ.63,77,361 ఆదాయం వచ్చినట్లు జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ రమేష్ ప్రకటించారు. జనాల్లో ఈ ఫ్యాన్సీ నంబర్ అంటే ఎంత పిచ్చి ఉందో ఈ ఆదాయం చూసి చెప్పొచ్చు.

# వారెవ్వా.. నెలకు రూ.6 వేలతో కోటి సంపాదన.. సింపుల్‌గా ఇలా చేయండి..

ఏది కావాలన్నా, ఏ పని చేయాలన్న డబ్బు కావాల్సిందే. డబ్బుతోనే అంతా ముడిపడి ఉంటుంది. అయితే తక్కువ జీతం ఉన్నవాళ్లు రూ.కోటి సంపాదించడం అసాధ్యం అనుకుంటారు. కానీ కొంచెం తెలివి ఉపయోగిస్తే అది చాలా ఈజీ అని ఆర్థిక నిపుణులు అంటున్నారు.నెలకు రూ.25,000 సంపాదనతో కోటి రూపాయలు సంపాదించడం అసాధ్యం అని మీరు అనుకుంటున్నారా? కానీ అది నిజం కాదని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. సరైన ప్రణాళిక, క్రమశిక్షణతో కూడిన పొదుపు, తెలివైన పెట్టుబడులతో ఎవరైనా కోటీశ్వరులు కావచ్చు. దీనికి చేయాల్సిందిల్లా చిన్న పొదుపుతో ప్రారంభించి, దానిని దీర్ఘకాలిక పెట్టుబడిగా మార్చడమే.బడ్జెట్ వేసుకోవడం చాలా ముఖ్యంమొదటి అడుగు మీ ఖర్చులను నియంత్రించడం. మీ ఆదాయంలో ఎంత ఖర్చు చేస్తున్నారు, ఎంత పొదుపు చేస్తున్నారు అనేది ఎప్పటికప్పుడు చూసుకోవడం అవసరం. నెలకు రూ. 25,000 జీతం వస్తే.. అందులో 20శాతం నుంచి 30శాతం అంటే రూ.5,000 నుంచి రూ.7,500 వరకు పొదుపు చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకోండి. మీరు ఎంత త్వరగా పొదుపు చేయడం ప్రారంభిస్తే, మీ డబ్బు అంత వేగంగా పెరుగుతుంది.కాంపౌండింగ్ మ్యాజిక్:మీరు పొదుపు చేసిన డబ్బును తెలివిగా పెట్టుబడి పెడితే.. అది కాలక్రమేణా భారీగా పెరుగుతుంది. దీనినే కాంపౌండింగ్ అని అంటారు. ఉదాహరణకు.. మీరు ప్రతి నెలా రూ. 6,000ను ఏదైనా మంచి మ్యూచువల్ ఫండ్‌లో 12శాతం సగటు వార్షిక రాబడితో పెట్టుబడి పెడితే, కేవలం 24 ఏళ్లలోనే మీ దగ్గర కోటి రూపాయలకు పైగా డబ్బు జమవుతుంది. మీరు చేసే చిన్న చిన్న పొదుపులే పెద్ద సంపదగా మారడానికి కాంపౌండింగ్ సహాయపడుతుంది.సరైన పెట్టుబడులు ఎంచుకోండి:క్రమబద్ధమైన పెట్టుబడి ప్రణాళికలు, ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ దీర్ఘకాలంలో సంపదను పెంచుకోవడానికి మంచి మార్గాలు. మీకు రిస్క్ తీసుకోవడం ఇష్టం లేకపోతే, ఈక్విటీ మరియు డెట్ ఫండ్స్ కలయికతో కూడిన పెట్టుబడులను ఎంచుకోవచ్చు. మీ పోర్ట్‌ఫోలియోను ఎప్పటికప్పుడు సమీక్షించుకోవడం చాలా అవసరం.అప్పులకు దూరంగా ఉండండి:అధిక వడ్డీ ఉండే అప్పులు, పర్సనల్ లోన్స్, క్రెడిట్ కార్డులు మీ సంపాదనను హరిస్తాయి. వాటికి దూరంగా ఉండటం మంచిది. అలాగే కనీసం 6-12 నెలల ఖర్చులకు సరిపడా అత్యవసర నిధిని ఏర్పాటు చేసుకోవడం కూడా ముఖ్యం. ఇది ఆర్థిక కష్టాల సమయంలో మీ పెట్టుబడులను వెనక్కి తీసుకోకుండా కాపాడుతుంది. సంపదను నిర్మించడం అనేది ఒక సుదీర్ఘ ప్రక్రియ. మార్కెట్ ఒడిదుడుకులను పట్టించుకోకుండా, క్రమశిక్షణతో మీ పెట్టుబడులను కొనసాగిస్తే మీరు తప్పకుండా మీ లక్ష్యాన్ని చేరుకోగలరు. నెలకు రూ.25,000 జీతంతో కూడా మీరు కోటీశ్వరులు కాగలరని గుర్తుంచుకోండి.వారెవ్వా.. నెలకు రూ.6 వేలతో కోటి సంపాదన.. సింపుల్‌గా ఇలా చేయండి..ఏది కావాలన్నా, ఏ పని చేయాలన్న డబ్బు కావాల్సిందే. డబ్బుతోనే అంతా ముడిపడి ఉంటుంది. అయితే తక్కువ జీతం ఉన్నవాళ్లు రూ.కోటి సంపాదించడం అసాధ్యం అనుకుంటారు. కానీ కొంచెం తెలివి ఉపయోగిస్తే అది చాలా ఈజీ అని ఆర్థిక నిపుణులు అంటున్నారు.వారెవ్వా.. నెలకు రూ.6 వేలతో కోటి సంపాదన.. సింపుల్‌గా ఇలా చేయండి..నెలకు రూ.25,000 సంపాదనతో కోటి రూపాయలు సంపాదించడం అసాధ్యం అని మీరు అనుకుంటున్నారా? కానీ అది నిజం కాదని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. సరైన ప్రణాళిక, క్రమశిక్షణతో కూడిన పొదుపు, తెలివైన పెట్టుబడులతో ఎవరైనా కోటీశ్వరులు కావచ్చు. దీనికి చేయాల్సిందిల్లా చిన్న పొదుపుతో ప్రారంభించి, దానిని దీర్ఘకాలిక పెట్టుబడిగా మార్చడమే.బడ్జెట్ వేసుకోవడం చాలా ముఖ్యంమొదటి అడుగు మీ ఖర్చులను నియంత్రించడం. మీ ఆదాయంలో ఎంత ఖర్చు చేస్తున్నారు, ఎంత పొదుపు చేస్తున్నారు అనేది ఎప్పటికప్పుడు చూసుకోవడం అవసరం. నెలకు రూ. 25,000 జీతం వస్తే.. అందులో 20శాతం నుంచి 30శాతం అంటే రూ.5,000 నుంచి రూ.7,500 వరకు పొదుపు చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకోండి. మీరు ఎంత త్వరగా పొదుపు చేయడం ప్రారంభిస్తే, మీ డబ్బు అంత వేగంగా పెరుగుతుంది.కాంపౌండింగ్ మ్యాజిక్:మీరు పొదుపు చేసిన డబ్బును తెలివిగా పెట్టుబడి పెడితే.. అది కాలక్రమేణా భారీగా పెరుగుతుంది. దీనినే కాంపౌండింగ్ అని అంటారు. ఉదాహరణకు.. మీరు ప్రతి నెలా రూ. 6,000ను ఏదైనా



మంచి మ్యూచువల్ ఫండ్‌లో 12శాతం సగటు వార్షిక రాబడితో పెట్టుబడి పెడితే, కేవలం 24 ఏళ్లలోనే మీ దగ్గర కోటి రూపాయలకు పైగా డబ్బు జమవుతుంది. మీరు చేసే చిన్న చిన్న పొదుపులే పెద్ద సంపదగా మారడానికి కాంపౌండింగ్ సహాయపడుతుంది.సరైన పెట్టుబడులు ఎంచుకోండి:క్రమబద్ధమైన పెట్టుబడి ప్రణాళికలు, ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ దీర్ఘకాలంలో సంపదను పెంచుకోవడానికి మంచి మార్గాలు. మీకు రిస్క్ తీసుకోవడం ఇష్టం లేకపోతే, ఈక్విటీ మరియు డెట్ ఫండ్స్ కలయికతో కూడిన పెట్టుబడులను ఎంచుకోవచ్చు. మీ పోర్ట్‌ఫోలియోను ఎప్పటికప్పుడు సమీక్షించుకోవడం చాలా అవసరం.అప్పులకు దూరంగా ఉండండి:అధిక వడ్డీ ఉండే అప్పులు, పర్సనల్ లోన్స్, క్రెడిట్ కార్డులు మీ సంపాదనను హరిస్తాయి. వాటికి దూరంగా ఉండటం మంచిది. అలాగే కనీసం 6-12 నెలల ఖర్చులకు సరిపడా అత్యవసర నిధిని ఏర్పాటు చేసుకోవడం కూడా ముఖ్యం. ఇది ఆర్థిక కష్టాల సమయంలో మీ పెట్టుబడులను వెనక్కి తీసుకోకుండా కాపాడుతుంది. సంపదను నిర్మించడం అనేది ఒక సుదీర్ఘ ప్రక్రియ. మార్కెట్ ఒడిదుడుకులను పట్టించుకోకుండా, క్రమశిక్షణతో మీ పెట్టుబడులను కొనసాగిస్తే మీరు తప్పకుండా మీ లక్ష్యాన్ని చేరుకోగలరు. నెలకు రూ.25,000 జీతంతో కూడా మీరు కోటీశ్వరులు కాగలరని గుర్తుంచుకోండి.

# రైలు ప్రయాణంలో ఈ ఒక్క పొరపాటు చేస్తే చాలు.. జరిమానా, శిక్ష పడుతుంది

మన ఇండియన్ రైల్వేలో రకరకాల నియమ నిబంధనలు ఉంటాయి. ప్రయాణికులు అన్నింటిని కూడా తెలుసుకోవడం చాలా ముఖ్యం. రైళ్లలో సామాన్యుల నుంచి ఉన్నత వర్గాల వరకు ప్రయాణాలు కొనసాగిస్తుంటారు. అయితే చిన్నపాటి పొరపాటు చేసినా జరిమానాతో పాటు శిక్ష పడే అవకాశాలు కూడా ఉంటాయి..: ప్రతి ఒక్కరు రైలు ప్రయాణం చేసే ఉంటారు. తక్కువ ఛార్జీలు ఉండటం కారణంగా సామాన్యులు సైతం రైలు ప్రయాణాన్ని ఎంచుకుంటారు. ఇక రైలు ప్రయాణం చేసేటప్పుడు కొన్ని విషయాలు గుర్తించుకోవడం చాలా ముఖ్యం. రైల్వే నిబంధనలకు అనుగుణంగా ప్రయాణికులు ఏదైనా పొరపాటు చేస్తే శిక్ష, జరిమానా పడే అవకాశం ఉంటుందని గుర్తించుకోవాలి.ఇది కూడా చదవండి: 5 ఏళ్లలో అద్భుతాలు చేసిన 15 రూపాయల స్టాక్.. రూ.1 లక్షకు రూ.12 కోట్ల రాబడిముఖ్యంగా రైలులో చైన్ లాగడం. దీని గురించి అందరికి తెలిసే ఉంటుంది. కానీ కొందరు అనవసరంగా రైలులో చైన్ లాగినట్లయితే అందుకు శిక్షను, జరిమానాను అనుభవించాల్సి ఉంటుంది. అంతేకాకుండా రైల్లో ప్రయాణించేటప్పుడు అనువుగా ఉంది కదా అని మీ బ్యాగులు, ఇతర లగేజీని ఎక్కడపడితే అక్కడ తగిలిస్తే కూడా తప్పే అవుతుంది. ఇకపై అలా చేస్తే మీకు ఫైన్ తప్పదు. జరిమాననే కాకుండా శిక్ష కూడా పడవచ్చు. రైలును అత్యవసరంగా ఆపాల్సి వచ్చినప్పుడు ఉపయోగించే చైన్ గురించి తరచూ రైల్లో ప్రయాణించేవారికి.. తెలిసే ఉంటుంది. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు కానీ, లేదా అత్యవసర పరిస్థితుల్లో రైలును ఆపేందుకు ప్రతి బోగీలోనూ ఒక చైన్ తో ప్రత్యేక ఏర్పాటును చేస్తుంది రైల్వే.దీనిని లాగినప్పుడు ఆటోమేటిక్‌గా రైలుకు బ్రేకులు పడి ఆగిపోతుంటుంది. అయితే ఇప్పుడు ఈ చైన్ పద్ధతిని మార్చి, దాని స్థానంలో పాసింజర్స్ ఎమర్జెన్సీ అలారం సిగ్నలింగ్ డివైజ్ అమర్చారు. ఇది ఎరుపురంగులో ఉంటుంది. అంతేకాదు అది హ్యాండిల్‌ను పోలి ఉంటుంది. దీంతో ప్రయాణికులు దానికి బ్యాగులు, సెల్‌ఫోన్లు లాంటివి తగిలిస్తున్నారు. దీనివల్ల ఆ పరికరం ఆటోమేటిక్‌గా లాక్ అయ్యి రైలు నిలిచిపోతుంది. కొన్ని రైళ్లలో చైన్ కూడా ఉటుంది. ఇది కూడా చదవండి: రైలు ప్రయాణంలో ఈ ఒక్క పొరపాటు చేస్తే చాలు.. జరిమానా, శిక్ష పడుతుంది ముఖ్యంగా రైలులో చైన్ లాగడం. దీని గురించి అందరికి తెలిసే ఉంటుంది. కానీ కొందరు అనవసరంగా రైలులో చైన్ లాగినట్లయితే అందుకు శిక్షను, జరిమానాను అనుభవించాల్సి ఉంటుంది. అంతేకాకుండా రైల్లో ప్రయాణించేటప్పుడు అనువుగా ఉంది కదా అని మీ బ్యాగులు, ఇతర లగేజీని ఎక్కడపడితే అక్కడ తగిలిస్తే కూడా తప్పే అవుతుంది. ఇకపై అలా చేస్తే మీకు ఫైన్ తప్పదు. జరిమాననే కాకుండా శిక్ష కూడా పడవచ్చు. రైలును అత్యవసరంగా ఆపాల్సి వచ్చినప్పుడు ఉపయోగించే చైన్ గురించి తరచూ రైల్లో ప్రయాణించేవారికి.. తెలిసే ఉంటుంది. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు కానీ, లేదా అత్యవసర పరిస్థితుల్లో రైలును ఆపేందుకు ప్రతి బోగీలోనూ ఒక చైన్ తో ప్రత్యేక ఏర్పాటును చేస్తుంది రైల్వే.దీనిని లాగినప్పుడు ఆటోమేటిక్‌గా రైలుకు బ్రేకులు పడి ఆగిపోతుంటుంది. అయితే ఇప్పుడు ఈ చైన్ పద్ధతిని మార్చి, దాని స్థానంలో పాసింజర్స్ ఎమర్జెన్సీ అలారం సిగ్నలింగ్ డివైజ్ అమర్చారు. ఇది ఎరుపురంగులో ఉంటుంది. అంతేకాదు అది హ్యాండిల్‌ను పోలి ఉంటుంది. దీంతో ప్రయాణికులు దానికి బ్యాగులు, సెల్‌ఫోన్లు లాంటివి తగిలిస్తున్నారు. దీనివల్ల ఆ పరికరం ఆటోమేటిక్‌గా లాక్ అయ్యి రైలు నిలిచిపోతుంది. కొన్ని రైళ్లలో చైన్ కూడా ఉటుంది.ఇది కూడా చదవండి: %జుశ్రీవష్‌తీఅష ాషశీశీవతీ%: ఒక్కసారి ఛార్జ్ చేస్తే 156 కి.మీ ప్రయాణం.. దీన్ని చూస్తేనే కొనేస్తారు!ఇది చట్టరిత్యా నేరమని, ఇలాంటి నేరానికి పాల్పడితే జరిమానాతోపాటు జైలు శిక్ష కూడా పడుతుందని రైల్వే శాఖ హెచ్చరిస్తోంది. ఈ తరహా ఘటనలు అక్టోబరు వరకూ డివిజన్ వ్యాప్తంగా 2,159 జరిగినట్టు రైల్వే అధికారుల నివేదికల ద్వారా తెలుస్తోంది. ప్రయాణికులు సరైన కారణం లేకుండా అలారం చైన్ ఉపయోగించడం తీవ్రమైన నేరమని, రైల్వే చట్టం 141 సెక్షన్ ప్రకారం 1000 రూపాయిలు జరిమానా, లేదా ఒక ఏడాది జైలు శిక్ష లేదా



రెండు విధించే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. సో.. ఇలాంటి విషయాల్లో రైలు ప్రయాణికులు జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నాము. ప్రయాణం చేసేటప్పుడు మీ లగేజీని ఎక్కడ పడితే అక్కడ ఉంచకుండా జాగ్రత్తగా ఉండండి. తెలియకుండా చైన్‌కు బ్యాగులు తగిలించినట్లయితే రైలు ఆగిపోయే అవకాశం ఉంది. దీని వల్ల మీరు ఇబ్బందులు పడే అవకాశం ఉంది.ఇది చట్టరిత్యా నేరమని, ఇలాంటి నేరానికి పాల్పడితే జరిమానాతోపాటు జైలు శిక్ష కూడా పడుతుందని రైల్వే శాఖ హెచ్చరిస్తోంది. ఈ తరహా ఘటనలు అక్టోబరు వరకూ డివిజన్ వ్యాప్తంగా 2,159 జరిగినట్టు రైల్వే అధికారుల నివేదికల ద్వారా తెలుస్తోంది. ప్రయాణికులు సరైన కారణం లేకుండా అలారం చైన్ ఉపయోగించడం తీవ్రమైన నేరమని, రైల్వే చట్టం 141 సెక్షన్ ప్రకారం 1000 రూపాయిలు జరిమానా, లేదా ఒక ఏడాది జైలు శిక్ష లేదా రెండు విధించే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. సో.. ఇలాంటి విషయాల్లో రైలు ప్రయాణికులు జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నాము. ప్రయాణం చేసేటప్పుడు మీ లగేజీని ఎక్కడ పడితే అక్కడ ఉంచకుండా జాగ్రత్తగా ఉండండి. తెలియకుండా చైన్‌కు బ్యాగులు తగిలించినట్లయితే రైలు ఆగిపోయే అవకాశం ఉంది. దీని వల్ల మీరు ఇబ్బందులు పడే అవకాశం ఉంది.

# డీమార్ట్‌లో షాపింగ్ చేస్తున్నారా..? ఇలా చేస్తే.. మీ బడ్జెట్ షాపింగ్‌తో భారీ తగ్గింపులు..

డిమార్ట్‌లు ఎల్లప్పుడూ రద్దీగా ఉంటాయి. ప్రస్తుతం ఇది మెట్రో నగరాలు, చిన్న పట్టణాలలో కూడా విస్తరిస్తోంది. అయితే, డి-మార్ట్‌కు వెళ్లే కస్టమర్లు గుర్తుంచుకోవలసిన కొన్ని విషయాలు ఉన్నాయి. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని మీరు డి-మార్ట్‌లో షాపింగ్ చేయడం ద్వారా గొప్ప ప్రయోజనాలను పొందవచ్చు. అవేంటో ఇక్కడ చూద్దాం..అనేది మధ్యతరగతి ప్రజలకు ఇష్టమైన స్టోర్. %ణమీఖతీ% సరసమైన ధరలకు నాణ్యమైన ఉత్పత్తులను అందిస్తుంది.. కాబట్టి, ప్రజలు %ణమీఖతీ%లో వస్తువులను కొనుగోలు చేస్తారు. చాలా మంది డి మార్ట్‌లో గృహోపకరణాల నుండి విద్యుత్ ఉపకరణాల వరకు కొనడానికి ఇష్టపడతారు. అందుకే డిమార్ట్‌లు ఎల్లప్పుడూ రద్దీగా ఉంటాయి. ప్రస్తుతం ఇది మెట్రో నగరాలు, చిన్న పట్టణాలలో కూడా విస్తరిస్తోంది. అయితే, డి-మార్ట్‌కు వెళ్లే కస్టమర్లు గుర్తుంచుకోవలసిన కొన్ని విషయాలు ఉన్నాయి. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని మీరు డి-మార్ట్‌లో షాపింగ్ చేయడం ద్వారా గొప్ప ప్రయోజనాలను పొందవచ్చు. అవేంటో ఇక్కడ చూద్దాం..కస్టమర్లను ఆకర్షించడానికి %ణహీూ=% పండుగలు లేదా ప్రత్యేక రోజులలో డిస్కౌంట్లను అందిస్తుంది. కొన్నిసార్లు వారాంతాల్లో కూడా ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉంటాయి. డిమార్ట్ షాపింగ్‌లో కిరాణా సామాగ్రి, ఎలక్ట్రానిక్స్, బట్టలు, బ్రాండెడ్ ఉత్పత్తులను తక్కువ ధరలకు విక్రయిస్తుంది. కొన్నిసార్లు మీరు అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ప్రసిద్ధ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌ల కంటే తక్కువ ధరలకు డిమార్ట్‌లో కొన్ని వస్తువులను కొనుగోలు చేయవచ్చు. అలాంటప్పుడు మీరు ఉత్పత్తులు చౌకగా ఉన్నాయని వాటిని కొనకూడదు. వాటి నాణ్యతపై కూడా శ్రద్ధ వహించాలి.ఎందుకంటే..%ణమీఖతీ% లో ఈ ఆఫర్లు ఉన్న ఉత్పత్తులు ఎక్కువగా పాత స్టాక్ లో కనిపిస్తుంటాయి. అందుకే ఆహార పదార్థాలు, సౌందర్య సాధనాలను కొనుగోలు చేసేటప్పుడు మీరు చాలా జాగ్రత్తగా ఉండాలి. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే రిటర్న్ పాలసీ. కొన్ని వస్తువులు, ముఖ్యంగా ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసినవి తిరిగి ఇవ్వబడవు. లోదుస్తులు, సౌందర్య సాధనాలు, వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులను తిరిగి ఇవ్వలేము. అదేవిధంగా, లోని కొన్ని వస్తువులను కూడా తిరిగి ఇవ్వలేము. అలాంటప్పుడు మీరు కొంటున్న ఉత్పత్తులను ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకుని తీసుకోవటం ఉత్తమం.ఫారెన్ ప్రియురాలితో ఇంటికి




వచ్చిన కొడుకు.కుటుంబ సభ్యుల రియాక్షన్ షాపింగ్ చిట్కాలు: కొన్ని వస్తువులు 'స్టాక్ ఉన్నంత వరకు' మాత్రమే అమ్ముడవుతాయి. కాబట్టి, మీరు వాటిని కొనుగోలు చేస్తే మీకు అవసరమైన నాణ్యత, ధర, రిటర్న్ పాలసీని పూర్తిగా చెక్ చేయకుండా వాటిని కొనుగోలు చేయకూడదు. డి-మార్ట్ సాధారణంగా గడువు తేదీకి దగ్గరగా ఉన్న వస్తువులపై అధిక డిస్కౌంట్లను అందిస్తుంది. అలాంటప్పుడు ఇలాంటి కొన్ని విషయాలను దృష్టిలో ఉంచుకోవడం ద్వారా, మీరు పెద్ద మొత్తంలో ఆదా చేయవచ్చు.డీమార్ట్‌లో షాపింగ్ చేస్తున్నారా..? ఇలా చేస్తే.. మీ బడ్జెట్ షాపింగ్‌తో భారీ తగ్గింపులు..! అనేది మధ్యతరగతి ప్రజలకు ఇష్టమైన స్టోర్. %ణమీఖతీ% సరసమైన ధరలకు నాణ్యమైన ఉత్పత్తులను అందిస్తుంది.. కాబట్టి, ప్రజలు %ణమీఖతీ%లో వస్తువులను కొనుగోలు చేస్తారు. చాలా మంది డి మార్ట్‌లో గృహోపకరణాల నుండి విద్యుత్ ఉపకరణాల వరకు కొనడానికి ఇష్టపడతారు. అందుకే డిమార్ట్‌లు ఎల్లప్పుడూ రద్దీగా ఉంటాయి. ప్రస్తుతం ఇది మెట్రో నగరాలు, చిన్న పట్టణాలలో కూడా విస్తరిస్తోంది. అయితే, డి-మార్ట్‌కు వెళ్లే కస్టమర్లు గుర్తుంచుకోవలసిన కొన్ని విషయాలు ఉన్నాయి. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని మీరు డి-మార్ట్‌లో షాపింగ్ చేయడం ద్వారా గొప్ప ప్రయోజనాలను పొందవచ్చు. అవేంటో ఇక్కడ చూద్దాం..కస్టమర్లను ఆకర్షించడానికి %ణహీూ=% పండుగలు లేదా ప్రత్యేక రోజులలో డిస్కౌంట్లను అందిస్తుంది. కొన్నిసార్లు వారాంతాల్లో కూడా ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉంటాయి. డిమార్ట్ షాపింగ్‌లో కిరాణా సామాగ్రి, ఎలక్ట్రానిక్స్, బట్టలు, బ్రాండెడ్ ఉత్పత్తులను తక్కువ ధరలకు విక్రయిస్తుంది. కొన్నిసార్లు మీరు అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ప్రసిద్ధ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌ల కంటే తక్కువ ధరలకు డిమార్ట్‌లో కొన్ని వస్తువులను కొనుగోలు చేయవచ్చు. అలాంటప్పుడు మీరు ఉత్పత్తులు చౌకగా ఉన్నాయని వాటిని కొనకూడదు. వాటి నాణ్యతపై కూడా శ్రద్ధ వహించాలి. ఈ ఆఫర్లు ఉన్న ఉత్పత్తులు ఎక్కువగా పాత స్టాక్ లో కనిపిస్తుంటాయి. అందుకే ఆహార పదార్థాలు, సౌందర్య సాధనాలను కొనుగోలు చేసేటప్పుడు మీరు చాలా జాగ్రత్తగా ఉండాలి. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే రిటర్న్ పాలసీ. కొన్ని వస్తువులు, ముఖ్యంగా ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసినవి తిరిగి ఇవ్వబడవు. లోదుస్తులు, సౌందర్య సాధనాలు, వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులను తిరిగి ఇవ్వలేము. అదేవిధంగా, %ణమీఖతీ% లోని కొన్ని వస్తువులను కూడా తిరిగి ఇవ్వలేము. అలాంటప్పుడు మీరు కొంటున్న ఉత్పత్తులను ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకుని తీసుకోవటం ఉత్తమం.షాపింగ్ చిట్కాలు: కొన్ని వస్తువులు 'స్టాక్ ఉన్నంత వరకు' మాత్రమే అమ్ముడవుతాయి. కాబట్టి, మీరు వాటిని కొనుగోలు చేస్తే మీకు అవసరమైన నాణ్యత, ధర, రిటర్న్ పాలసీని పూర్తిగా చెక్ చేయకుండా వాటిని కొనుగోలు చేయకూడదు. డి-మార్ట్ సాధారణంగా గడువు తేదీకి దగ్గరగా ఉన్న వస్తువులపై అధిక డిస్కౌంట్లను అందిస్తుంది. అలాంటప్పుడు ఇలాంటి కొన్ని విషయాలను దృష్టిలో ఉంచుకోవడం ద్వారా, మీరు పెద్ద మొత్తంలో ఆదా చేయవచ్చు.

## చెడు కొలెస్ట్రాల్?తో బాధపడుతున్నారా? ఇవి తింటే తగ్గుతాయంటున్న అధ్యయనాలు!

సైలెంట్ కిల్లర్?గా అధిక కొలెస్ట్రాల్

- వీటిని ఆహారంలో చేర్చుకుని చెక్ పెట్టొచ్చట!





కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలో మనం తినే ఆహారం చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. వ్యాయామం ద్వారా కొంతవరకు కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుకోగలిగినప్పటికీ, ఆహారపు అలవాట్లను మార్చుకోకపోతే దీర్ఘకాలం పాటు ఆరోగ్యంగా ఉండలేమంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో శరీరంలో చెడు కొలెస్ట్రాల్?ను తగ్గించుకోవడానికి ఎలాంటి ఆహారపు పదార్థాలను తీసుకోవాలనో ఇప్పుడు తెలుసుకుందాం? అవకాడో : అవకాడో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఆరోగ్యకరమైన కొవ్వులు, పీచు పదార్థం, మొక్కల సమ్మేళనాలు ఉంటాయని తెలిపారు. అవకాడోలు ఆహారంలో భాగంగా చేర్చుకోవడం వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుందని, ఇది ఆరోగ్యకరమైన గుండెకు తోడ్పడుతుందని పేర్కొన్నారు. గింజలు : బాదం, వాల్ నట్స్, వేరుశెనగ, ఇతర గింజలు తినడం వల్ల గుండెకు మంచిదని నిపుణులు చెబుతున్నారు. రోజుకు 2 ఔన్సుల గింజలు తినడం వల్ల చెడు కొలెస్ట్రాల్? 5 శాతం వరకు తగ్గించుకోవచ్చునని, గుండెను రక్షించే అదనపు పోషకాలను కలిగి ఉంటాయని అధ్యయనంలో తేలింది.


### డబుల్ చిన్?తో ఇబ్బంది పడుతున్నారా? - ఇలా చేస్తే సహజంగా తగ్గించుకోవచ్చట!

సోయాబీన్స్ : సోయాబీన్స్, వాటితో తయారు చేసిన ఆహారాలు, టోఫు, సోయా పాలు వంటివి శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో ఆరు వారాల పాటు రోజుకు సుమారు 25 గ్రాముల సోయా ప్రోటీన్ తీసుకోవడం వల్ల %ాణూ% స్థాయిలు 3 నుంచి 4 శాతం తగ్గుతుందని అధ్యయనంలో పేర్కొంది. బెర్రీలు : ఇవి కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తాయంటున్నారు. వీటిలో పీచు పదార్థం ఎక్కువగా ఉంటుందని, కొలెస్ట్రాల్ లేదా అనారోగ్యకరమైన సంతృప్త కొవ్వు ఉండదని పేర్కొన్నారు. పండ్లు, ముఖ్యంగా బెర్రీలు తినడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుందని, గుండె ఆరోగ్యానికి అవసరమైన పోషకాలను అందిస్తుందని తెలిపారు.

### చెడు కొలెస్ట్రాల్ తగ్గించే ఆహారం

ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు : ఈ ప్రత్యేక కొవ్వులు , ట్రైగ్లిజరైడ్ స్థాయిలను తగ్గించడంతో పాటు రక్తపోటును నియంత్రించడంలో కూడా సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. అంతేకాకుండా గుండె లయ సమస్యల ప్రమాదాన్ని తగ్గించవచ్చని అధ్యయనంలో పేర్కొంది. సాల్మన్, ట్యూనా, మాకేరెల్ వంటి చేపలను వారానికి రెండుసార్లు తినడం వల్ల బాడీలో చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. ఓట్స్ : రోజూ సుమారు ఒకటిన్నర కప్పుల ఓట్స్ తినడం వల్ల కొలెస్ట్రాల్ తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇందులో బీటా-గ్లూకాన్ అనే ఫైబర్ అనేది కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయపడుతుందని వివరించారు.

### చెడు కొలెస్ట్రాల్ తగ్గించే బాదం



ఆలివ్ ఆయిల్ : ఇందులో మోనోఅన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్ సమృద్ధిగా ఉంటాయి, ముఖ్యంగా ఒలీక్ యాసిడ్. ఇది చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచడంలో సహాయపడతాయంటున్నారు. ఈ నూనెతో తయారు చేసిన ఆహారం తీసుకోవడం వల్ల రక్తప్రవాహంలో చెడు కొలెస్ట్రాల్ పరిమాణం తగ్గుతుందని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. స్టెరాల్స్, స్టానాల్స్ : ఇవి సహజంగా లభించే మొక్కల సమ్మేళనాలు. ఇవి రక్తంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంతో పాటు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి పండ్లు, కూరగాయలు, గింజలు, నూనెలు, తృణధాన్యాలు వంటి అనేక ఆహారాలలో సహజంగా లభిస్తాయని, వీటిని వనస్పతి, గ్రానోలా బార్లు నుంచి నారింజ రసం, చాక్లెట్ లాంటి ఉత్పత్తుల్లో కూడా చేర్చుతారని వివరించారు. ఈ క్రమంలో రోజుకు 2 గ్రాముల ప్లాంట్ స్టెరాల్స్ లేదా స్టానాల్స్ తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ దాదాపు 10% తగ్గుతుందని అధ్యయనంలో పేర్కొంది. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

## షుగర్ పేషెంట్స్?కు అలర్ట్??

డయాబెటిస్ ఉన్నవాళ్లు ఈ లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయొద్దంటున్న వైద్యులు





డయాబెటిస్ శరీరంలోని అన్ని అవయవాల మీద తీవ్ర ప్రభావం చూపుతుంది. కళ్ల దగ్గరి నుంచి పాదాల వరకూ అన్నింటినీ దెబ్బతీస్తుంది. చాలా మందిలో పాదాల మీద పుండ్లు ఏర్పడటం గమనిస్తుంటాం. ఇవి మానకుండా మరింత వేధిస్తుంటాయి. ఈ కారణంగా దేశంలో ఏటా సుమారు లక్ష మందికి వేళ్లు, పాదాలు, కాళ్లు తొలగించాల్సి వస్తోందని నిపుణులు అంచనా వేస్తున్నారు. రోజురోజుకీ డయాబెటిస్ పెరిగిపోతున్న నేపథ్యంలో ఇలాంటి వారి సంఖ్య మరింత పెరిగే ప్రమాదం ఉండటం మరింత ఆందోళనకరమని అంటున్నారు. ఈ నేపథ్యంలోనే ఈ పరిస్థితి ఎదురుకాకుండా ఉండేదుకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం. డయాబెటిస్ గల వారిలో సుమారు 15-20 శాతం మందికి పాదాల మీద పుండ్లు ఏర్పడే ముప్పు పొంచి ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. చాలా మంది వీటిని నిర్లక్ష్యం చేయటం, పుండ్లు పెద్దగా అయ్యేంత వరకూ డాక్టర్‌ను సంప్రదించకపోవటం పెద్ద సమస్యగా మారుతుందంటున్నారు. దీంతో పుండ్లకు చికిత్స చేయటం కష్టంగా మారి, కొన్ని సందర్భాల్లో పాదాలు తొలగించాల్సిన పరిస్థితికి దారి తీస్తోందని చెబుతున్నారు. మిగతా దేశాలతో పోలిస్తే ఇలాంటి దుస్థితి మన దేశంలో ఎక్కువగా ఉండటం గమనార్హం. ఒకసారి వేళ్లో, పాదమో తొలగించినంత మాత్రాన సమస్య అంతటితో ఆగిపోలేదు. చాలా మందికి మరోసారి తొలగించాల్సిన అవసరం మూడు రెట్లు పెరుగుతుండటం ఆందోళనకు గురిచేస్తోందని అంటున్నారు. డయాబెటిస్ పుండ్లు తొలుత మానినవారితో పోలిస్తే వేళ్లు, పాదాలు తొలగించిన వారిలో అన్ని కారణాలతో మరణించే ముప్పూ ఎక్కువగానే ఉంటోందని నిపుణులు వెల్లడిస్తున్నారు. అందుకే తొలిదశలోనే పుండ్లను గుర్తించి, తగు చికిత్స తీసుకుంటే వేళ్లు, పాదాలు తొలగించటాన్ని చాలావరకూ నివారించుకునే వీలుంటుందని నేషనల్? హెల్త్ ఇన్?స్టిట్యూట్ సూచిస్తుంది.

## అర్ధరాత్రి వరకు నిద్రపోవడం లేదా? - పలు ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందట!

-నిద్రలేమితో ఆందోళన, డిప్రెషన్

నిద్ర విషయంలో కొన్ని నియమాలు తప్పనిసరంటున్న నిపుణులు!



నేటి ఆధునిక కాలంలో ప్రజల జీవన విధానం చాలా వేగంగా మార్పు చెందుతోంది. స్మార్ట్?ఫోన్లు, ల్యాప్?టాప్?ల వినియోగం, పని ఒత్తిడి విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఇక ఇలాంటి కారణాల వల్ల చాలా మంది సరైన సమయానికి నిద్రపోలేకపోతున్నారు. ఇలా రాత్రి లేట్?గా నిద్రపోవడం వల్ల ఉదయానికి నీరసం ఆవహిస్తుంది. దీని వల్ల కేవలం అలసట మాత్రమే కాకుండా, శారీరక, మానసిక ఆరోగ్యాలపై తీవ్రమైన ప్రతికూల ప్రభావాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. మరి, లేట్?గా నిద్రపోవడం వల్ల ఎలాంటి సమస్యలు వస్తాయో ఇప్పుడు తెలుసుకుందాం! బరువు పెరగడం : రాత్రిళ్లు ఆలస్యంగా పడుకోవడం వల్ల కొన్ని గంటలు మాత్రమే నిద్రపోతారని, దీంతో ఆకలిని నియంత్రించే లెప్టిన్, గ్రెలిన్ వంటి హార్మోన్లకు అంతరాయం కలుగుతుందని నిపుణులు చెబుతున్నారు. దీంతో అర్ధరాత్రి వేళ అతిగా తినడానికి దారితీస్తుందని, సరైన నిద్ర లేనప్పుడు శరీరం అధిక కేలరీల ఆహారాన్ని కోరుకుంటుందని, దీంతో బరువు పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఆరోగ్యకరమైన వ్యక్తులలో నిద్రకు అంతరాయం కలిగించే దీర్ఘకాలిక పరిణామాలలో రక్తపోటు,



డిస్లిపిడెమియా, హృదయ సంబంధ వ్యాధులు, బరువు సంబంధిత సమస్యలు, జీవక్రియ సిండ్రోమ్, టైప్ 2 డయాబెటిస్ వంటివి ఉన్నాయని పేర్కొంది. మూడ్ స్వింగ్స్ : మానసిక స్థితిని నియంత్రించడానికి నిద్ర కీలకమని నిపుణులు చెబుతున్నారు. సరైన నిద్ర లేకపోవడం వల్ల మెదడు విశ్రాంతి తీసుకోదని, దీనివల్ల మానసిక స్థితిలో మార్పులు, కోపం, చిరాకు, ఆందోళన, డిప్రెషన్ వంటి సమస్యలు వస్తాయని వివరిస్తున్నారు. కార్టిసాల్ స్థాయిల మార్పులు : నిద్రలేమి వల్ల కార్టిసాల్ స్థాయిలలో గణనీయమైన మార్పులు చోటుచేసుకుంటాయని నిపుణులు చెబుతున్నారు. తగినంత నిద్ర లేకపోవడం ఒత్తిడిని నిర్వహించే శరీర సామర్థ్యాన్ని దెబ్బతీస్తుందని పేర్కొంటున్నారు. ఒత్తిడి, పేలవమైన నిద్ర ఒకదానికొకటి సంబంధం కలిగి ఉంటుందని, ఇది జ్ఞాపకశక్తి, అభిజ్ఞా పనితీరును కూడా ప్రభావితం చేస్తుందని తెలుపుతున్నారు.

### ఏకాగ్రత లోపం

ఏకాగ్రత లోపం : నిద్ర లేకపోవడం వల్ల ఏకాగ్రత దెబ్బతింటుందని, జ్ఞాపకశక్తి తగ్గుతుందని %చీఫ్‌అశీఖుశ్రీ ాఱఎతీఖుతీఎ శీట వీవసఱఓఱఅవ% పేర్కొంది. పగటిపూట ఏదైనా పనిపై దృష్టి పెట్టడాన్ని కష్టతరం చేస్తుందని, దీంతో సమర్థవంతంగా చేయలేరని పేర్కొంటున్నారు. రోజుకు ఏడు గంటల కన్నా తక్కువ నిద్రపోవడం వల్ల ఏకాగ్రత, సరైన నిర్ణయాలు తీసుకోలేకపోవడం వల్ల తప్పులు చేసే అవకాశం పెరుగుతుందని హెచ్చరిస్తున్నారు. అలసట, బద్ధకం : రాత్రిపూట సరిగ్గా నిద్రపోకపోతే, ఉదయం లేచినప్పుడు అలసిపోయినట్లు, నీరసంగా అనిపిస్తుందంటున్నారు. దీంతో రోజంతా చురుకుగా ఉండలేరని వివరిస్తున్నారు. చర్మ సమస్యలు : నిద్రలేమి వల్ల కళ్ల కింద నల్లటి వలయాలు, చర్మం పాలిపోవడం, నిగారింపు కోల్పోతారని నిపుణులు చెబుతున్నారు. అంతే కాకుండా వృద్ధాప్య లక్షణాలు త్వరగా కనిపిస్తాయని పేర్కొంటున్నారు. గట్?పై ప్రభావం : నిద్ర లేమి గట్?ను ప్రభావితం చేస్తుందని, ఆలస్యంగా నిద్రపోవడం శరీర హార్మోన్ల సమతుల్యత, గట్ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని నిపుణులు చెబుతున్నారు. తక్కువ నిద్ర మెలటోనిన్, కార్టిసాల్ వంటి హార్మోన్లను నియంత్రిస్తుందని పేర్కొన్నారు. కాబట్టి ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ కనీసం 7 నుంచి 8 గంటల పాటు నాణ్యమైన నిద్రను పొందడం చాలా అవసరం అని నిపుణులు చెబుతున్నారు. రాత్రి 9 నుంచి 10 గంటల మధ్యలో నిద్రకు ఉపక్రమించడం మంచిదని సూచిస్తున్నారు. సరైన నిద్ర జీవక్రియ, రోగనిరోధక శక్తి, మానసిక ఆరోగ్యంపై సానుకూల ప్రభావం చూపుతుందని చెబుతున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య, మానసిక నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

## కేసీఆర్ తెలంగాణ ఎమోషన్

కాళేశ్వరంపై కాంగ్రెస్ దర్యాప్తు ముగిసింది. ఇక ఇప్పుడు బీజేపీ వంతు వచ్చింది. లక్ష కోట్ల రూపాయల ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందని ఆరోపిస్తున్న రేవంత్‌రెడ్డికి, తను నియమించిన జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికలో అందుకు తగిన ఆధారాలేవీ దొరకనట్టున్నాయి. అందుకే, అవినీతి ఆరోపణలపై దర్యాప్తును సీబీఐకి అప్పగించారు. అయితే, బీజేపీ అధికారంలోకి వచ్చాక సీబీఐ విశ్వసనీయత దెబ్బతిన్నది. కేంద్ర దర్యాప్తు సంస్థలను ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల నేతల పైకి కేంద్రంలోని బీజేపీ ఎగదోస్తుందని రాహుల్ గాంధీ పదే పదే ఆరోపిస్తున్నారు. కానీ, అదే పార్టీ నుంచి సీఎం అయిన రేవంత్ మాత్రం విచిత్రంగా రాష్ట్రంలో సీబీఐ దర్యాప్తుపైన ఉన్న అడ్డంకులను ఎత్తివేశారు. మరి ఆయన బీజేపీతో ఏం ఒప్పందం చేసుకున్నారో ఏమో! ఘోష్ కమిషన్ నివేదికలో ప్రపంచం బద్దలయ్యే విషయం ఉన్నదని, ప్రజలకు ఆ వాస్తవాలు తెలియాలని, కేసీఆర్ అవినీతిని అసెంబ్లీ సాక్షిగా ప్రజల ముందు పెడుతామని ప్రచారం చేసిన కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి.. ఆ కమిషన్‌పై చర్చను మాత్రం అసెంబ్లీలో అర్ధరాత్రి చేపట్టారు. నిజంగా వారు ఆరోపించినట్టే లక్ష కోట్ల అవినీతి జరిగి ఉంటే, దొంగచాటుగా అర్ధరాత్రి చర్చ ఎందుకు పెట్టారు? అర్ధరాత్రి దర్యాప్తును సీబీఐకి ఎందుకు అప్పగించారు? అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేస్తానని అహర్నిశలు అడ్డగోలుగా శ్రమిస్తున్న రేవంత్‌రెడ్డి కుట్ర రాజకీయాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. కేసీఆర్ రైతుబంధు. ఆడపిల్లలకు మేనమామ. ముసలివాళ్లకు కొన్న కొడుకు. సబ్బండవర్ణాల సంక్షేమాన్ని కాంక్షించినవాడు. గోదావరి నీళ్లను ఎదురెక్కించి తెలంగాణను సస్యశ్యామలం చేసిన అపర భగీరథుడు. కులవృత్తులను ప్రోత్సహించి ఆర్థిక వ్యవస్థను నిలబెట్టినవాడు. కేసీఆర్



అంటే ఓ ఎమోషన్. అది రాజకీయాలకతీతమైనది. ప్రతీ ఒక్క తెలంగాణ పౌరుడి గుండెల్లో కేసీఆర్ ఉన్నారు. ఆ ఎమోషన్‌ను అవినీతి బురద జల్లడం ద్వారా తెలంగాణ ప్రజల నుంచి దూరం చేద్దామనుకుంటున్న రేవంత్ కుటిల బుద్ధిని తెలంగాణ సమాజమంతా గుర్తించాలి. రాష్ట్ర అభివృద్ధి, రాష్ట్ర ప్రజల సంక్షేమమే ఊపిరిగా, తన జీవితాన్ని తెలంగాణకే అంకితం చేసిన కేసీఆర్‌కు ఈ కపట నాటకాల వేల తెలంగాణ పౌరులుగా మనమంతా మద్దతుగా నిలబడాలి. కాంగ్రెస్, బీజేపీ కుట్రలను ఎన్నికల క్షేత్రంలోనే తిప్పికొట్టాలి. మళ్లీ మన తెలంగాణను బాగుచేసుకోవాలి. ఇదే తక్షణ కర్తవ్యం.

## చైనా- ఇండియా మైత్రీ బంధం..



ప్రపంచ రాజకీయ వాతావరణం వేగంగా మారిపోతున్న తరుణంలో, ఆసియాలోని రెండు అతిపెద్ద దేశాలైన భారతదేశం, చైనాల మధ్య సంబంధాలు కొత్త మలుపు తిరిగాయి. భారతీయ ఉత్పత్తులపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఏకంగా 50% టారిఫ్‌ల భారం మోపిన వేళ.. ఎస్‌సీఓ వేదికగా భారత్, చైనా మైత్రీబంధం బలపడటం వేగంగా మారుతున్న అంతర్జాతీయ పరిణామాలకు దర్పణం పట్టింది. దాదాపు ఏడేళ్ల తర్వాత మోడీ చైనాలో పర్యటించడం విశేషం. గల్వాన్ ఘటన తర్వాత ఉద్రిక్తతకు నిలయంగా మారిన సరిహద్దు సమస్యను పరస్పర విశ్వాసం, గౌరవం, సున్నితత్వంతో పరిష్కరించుకునేందుకు భారత్, చైనా ముందుకొచ్చాయి.

### వాణిజ్య బంధానికి కొత్త ఊపు..

షాంఘై సహకార సంస్థ(ఎస్‌సీఓ) శిఖరాగ్ర సదస్సు సన్నాహక భేటీలో భాగంగా భారత ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ సమావేశమై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. భారత్-చైనా సంబంధాల్లో పరస్పర మైత్రి బంధం బలపడడం ఆర్థిక స్వావలంబన, వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తి కోసం ఆసియా దేశాలు వెతుకుతున్న దారిని ప్రతిబింబిస్తుంది. భారతీయులకు టూరిస్ట్ వీసాలు జారీ చేయడానికి చైనా ముందుకు రావడం, నేరుగా విమాన సర్వీసులను పునరుద్ధరించే ప్రక్రియ మొదలవడం వంటి నిర్ణయాలు పటిష్ట ద్వైపాక్షిక సంబంధాలకు దోహద పడతాయి. ఈ సమావేశంలో చర్చించిన అంశాలు సంకీర్ణ ప్రపంచ రాజకీయాల నడుమ భారత్-చైనా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలపరుస్తున్నాయి.

### వ్యూహాత్మక స్వతంత్రతపై స్పష్టత

ఈ భేటీలో ఒక ముఖ్యమైన అంశం మూడో దేశ జోక్యాన్ని అనుమతించకుండా, పరస్పర వ్యూహాత్మక సార్వభౌమత్వాన్ని గౌరవించుకోవాలని ఇరుదేశాల మధ్య అంగీకారం ఏర్పడింది. ఇది భారతదేశం, చైనా రెండూ తమ స్వతంత్రతను కాపాడుకుంటూనే, పరస్పర ప్రయోజనాల కోసం కలిసి పని చేయాలన్న ధృఢ సంకల్పానికి సంకేతం. అలాగే ఈ సమావేశంలో చర్చకు వచ్చిన మరో అంశం, చైనా కంపెనీలకు భారత్‌లో అవకాశాలు కల్పించడం ద్వారా విద్యుత్ వాహన రంగాన్ని వేగంగా అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టడం. భారతదేశంలో పెరుగుతున్న ఇ-వాహన అవసరాన్ని తీర్చడంలో ఈ సహకారం కీలక పాత్ర పోషించగలదు.

### బ్రిక్స్, ఎస్‌సీఓలో భారత పాత్ర

ఇరుదేశాల మధ్య పునర్నిర్మిత మైత్రి వాతావరణం, భారత్‌కు బ్రిక్స్, ఎస్‌సీఓ వంటి అంతర్జాతీయ వేదికలపై మరింత బలమైన నాయకత్వాన్ని అందించే అవకాశాన్ని తెలియజేస్తుంది. చైనా నుండి వస్తున్న మద్దతు, భారతదేశం విశ్వవ్యాప్తంగా ప్రభావాన్ని పెంచే అవకాశాలను ప్రసారం చేస్తోంది. పంచశీల సూత్రాల ఆధారంగా ద్వైపాక్షిక సంబంధాలను పునరుద్ధరించగలిగితే ప్రాంతీ య స్థిరత్వానికి దోహదం చేస్తాయి.

ఘర్షణల కన్నా మైత్రి మేలే!

ఈ భేటీ ద్వారా భారత్-చైనా నాయకులు ప్రపంచానికి పంపిన సందేశం స్పష్టమైనది. ఘర్షణల కన్నా మైత్రి మేలని, వ్యత్యాసాల కన్నా సహకారం ప్రధానమని, అనుమానాల కన్నా విశ్వాసం మిన్న అని, శతాబ్దానికి ఒక్కసారి వచ్చే ఈ తరహా అంతర్జాతీయ మలుపులో, ఆసియా దేశాల మధ్య సుస్థిరత, శాంతి, వ్యాపార ప్రయోజనాలు ప్రాధాన్యత పొందాలని కోరుకుంటే, ఇటువంటి నిర్ణయాలు ఒక నూతన దిశను సూచిస్తాయి. భారత్-చైనా మైత్రి బంధం ఇప్పటివరకు అనేక అడ్డంకులు ఎదుర్కొంది. అయితే, ఇప్పుడు ఆ బంధాన్ని భవిష్యత్ తరాల సంక్షేమం దృష్టిలో ఉంచుకుని మలచాల్సిన సమయం వచ్చింది. రాజకీయాలను పక్కన పెట్టి ప్రజల అవసరాలకు పూరకంగా వ్యవహరించగలిగితే, భారత్-చైనా బంధం కేవలం ద్వైపాక్షికంగా కాక, ప్రపంచ శాంతికి మార్గదర్శకంగా నిలవగలదు.

# ప్రభాస్- ప్రశాంత్ వర్మ మూవీ.. టాలీవుడ్ లో ఇదే తొలిసారి..





పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, టాలెంటెడ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ కాంబినేషన్ లో ఓ సినిమా రాబోతుందని ఎప్పటి నుంచో వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. దానిపై ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన రానప్పటికీ.. అంతా ఫిక్స్ అయిపోయారు. కొన్ని రోజుల క్రితం సైమా అవార్డ్స్ ఫంక్షన్ లో ప్రశాంత్ వర్మ హింట్ కూడా ఇచ్చారు. అయితే బ్లాక్ బస్టర్ హిట్ హనుమాన్ మూవీతో పాన్ ఇండియా రేంజ్ లో గుర్తింపు సంపాదించుకున్న ప్రశాంత్ వర్మ.. ఆ తర్వాత బాలీవుడ్ స్టార్ హీరో రణవీర్ సింగ్ తో వర్క్ చేసేందుకు సిద్ధమయ్యారు. వీరిద్దరి కాంబోలో బ్రహ్మరాక్షస్ ప్రాజెక్ట్ తెరకెక్కనుందని టాక్ వచ్చింది. కానీ ఇంతలో రణవీర్ సినిమా నుంచి తప్పుకున్నారు. ఆ మైథలాజికల్ స్టోరీనే ప్రభాస్ బాడీ లాంగ్వేజ్‌కు అనుగుణంగా మార్చి, ప్రశాంత్ వర్మ ఇప్పుడు తెరకెక్కించనున్నట్లు సినీ వర్గాల్లో వినిపిస్తోంది. దీనిపై స్పష్టత లేకపోయినా అదే నిజమని తెలుస్తోంది. ప్రముఖ హొంబలే ఫిల్మ్స్ ఆ సినిమాను నిర్మిస్తుందని సమాచారం. ఇప్పటికే ఆ బ్యానర్.. ప్రభాస్ తో మూడు సినిమాలు ఉంటాయని ప్రకటించింది. దీంతో భవిష్యత్తులో ప్రభాస్- వర్మ- హొంబలే ప్రాజెక్టు ఉండడం కన్ఫర్మ్. అయితే పెద్ద పెద్ద సినిమాలకు ముందే స్క్రిప్ట్ వర్క్ పూర్తి చేయడంతోపాటు 60 శాతం వీఎఫ్ఎక్స్ పనులను విజువలైజ్ చేయడం ముఖ్యమనే చెప్పాలి. అలా చేయకపోతే నిర్మాతలకు భారంగా మారుతుంది. ప్రాజెక్టు విషయంలో అనివార్యమైన ఆలస్యం కూడా అవుతుంది. ఇప్పుడు ప్రభాస్ సినిమాలో అలాంటివేం జరగకుండా ప్రశాంత్ వర్మ ముందుకెళ్తున్నట్లు తెలుస్తోంది. స్క్రిప్ట్ వర్క్ తో పాటు ప్రీ విజువలైజేషన్ పనులు ఇప్పటికే కంప్లీట్ చేశారని సమాచారం. అనేక సన్నివేశాలు, షాట్లు, ఫ్రేమ్ లకు ప్రీ విజువలైజేషన్ చేసినట్లు వినికిడి.




నెవ్వర్ బిఫోర్ అనేలా సినిమా తీయడానికి ప్లాన్ చేస్తున్నారని టాక్ వినిపిస్తోంది. అయితే ఓ టాలీవుడ్ సినిమాకు ఇంత పెద్ద ఎత్తున ప్రీ విజువలైజేషన్ ఇదే తొలిసారి అని ప్రచారం జరుగుతోంది. దీంతో ప్రశాంత్ వర్మ ఎంత కొత్తగా ప్లాన్ చేస్తున్నారో అర్థమవుతోంది. అదే సమయంలో ప్రభాస్ పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. అవి కంప్లీట్ అయ్యాక వర్మతో వర్క్ చేస్తారని తెలుస్తోంది. ఇంతలో ప్రీ ప్రొడక్షన్ పనులు కూడా పూర్తి చేయాలనే ఆలోచనలో వర్మ ఉన్నారు. త్వరలో అన్ని వివరాలను షేర్ చేసు కోనున్నారట.

# ఓజీ, కాంతార వెయిటింగ్.. వాళ్లు ఏం చేస్తారో?






పాన్ ఇండియా రేంజ్ లో ఎన్నో బడా సినిమాలు రూపొందుతున్నాయి. శరవేగంగా షూటింగ్ లను కూడా జరుపుకుంటున్నాయి. ఇప్పటికే అనేక చిత్రాలు రిలీజ్ డేట్స్ ను ఖరారు చేసుకున్నాయి. మరికొన్ని రోజుల్లో పలు సినిమాలు ప్రేక్షకుల ముందు రానున్నాయి. అందులో ఓజీ, కాంతార చాప్టర్-1 సినిమాలు ఉన్నాయి. ఆ రెండు సినిమాలు ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకుని.. రిలీజ్ కు సిద్ధమవుతున్నాయి. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ ను కంప్లీట్ చేస్తున్నారు మేకర్స్. అదే సమయంలో పాన్ ఇండియా రేంజ్ లో భారీ ఎత్తున విడుదల చేసేందుకు కూడా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ఓజీ మూవీ.. రిలీజ్ కు ముందే ఓవర్సీస్ లో రికార్డులు క్రియేట్ చేస్తోంది. అయితే ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో కూడా ఓజీ, కాంతార ప్రీక్వెల్ భారీ స్థాయిలో రిలీజ్ కానుండగా.. ఇప్పుడు మేకర్స్ తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల కోసం ఆయా సినిమాల మేకర్స్ వెయిట్ చేస్తున్నారు. ఎందుకంటే ఇప్పటికే ఆ రాష్ట్ర ప్రభుత్వం టికెట్ల పెంపుదల, ప్రత్యేక ప్రీమియర్ షోలు ఉండవని కొన్ని రోజుల క్రితం స్పష్టం చేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రం అన్ని చిత్రాలకు ధరల పెంపుదల, ప్రత్యేక షోలు మంజూరు చేస్తోంది. ఇప్పుడు దసరా సెలవుల సీజన్ లో విడుదలయ్యే ఓజీ, కాంతార ఛాప్టర్-1కు కోసం అవసరమైన టికెట్ రేట్ పెంపుతో ప్రత్యేక షోలకు ఏపీ ప్రభుత్వం అనుమతులు మంజూరు చేస్తుంది. కానీ తెలంగాణ సర్కార్ నిర్ణయంపై అస్పష్టంగా ఉంది. తమ చిత్రానికి మద్దతు ఇస్తుందని ఓజీ మేకర్స్ మాత్రం నమ్మకంగా ఉన్నారు. ఇటీవల టికెట్ రేట్లపై కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్న వేళ.. కాంతార చాప్టర్ 1 మేకర్స్ ఆ రాష్ట్రంలో టికెట్ల పెంపు కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఏదేమైనా తెలంగాణ ప్రభుత్వం ఏం చేస్తుందన్నది ఆసక్తికరంగా మారింది. అయితే మిరాయ్, కిష్కింధపురి చిత్రాలు ఎటువంటి టికెట్ల పెంపు లేకుండా చాలా బాగా రాణిస్తున్నాయి. ధరల పెంపును ప్రేక్షకులు వ్యతిరేకిస్తున్నారని స్పష్టం చేస్తున్నాయి. కానీ ఓజీ, కాంతార ప్రీక్వెల్ వంటి పెద్ద సినిమాలకు నిర్మాతలు టికెట్ల పెంపును పొందవలసి ఉంటుంది. కాగా.. పవన్ కళ్యాణ్ నటించిన ఓజీ సెప్టెంబర్ 25న విడుదల అవ్వనుంది. రిషబ్ శెట్టి కాంతార చాప్టర్ 1 అక్టోబర్ 2న రిలీజ్ కానుంది.

# ఎద అందాలతో చెమటలు పట్టిస్తున్న అనన్య పాండే.. హీటెక్కిపోతున్న కుర్రాళ్లు!

అనన్య పాండే.. ఈ పేరు గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. తెలుగులో చేసింది ఒక సినిమానే అయినా నిత్యం ఏదో ఒక రూమర్ తో వార్తల్లో నిలుస్తోంది ఈ చిన్నది. తెలుగులో విజయ్ దేవరకొండ హీరోగా నటించిన 'లైగర్' అనే సినిమాతో తొలిసారి తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. మొదటి సినిమాతోనే డిజాస్టర్ ని అందుకున్న ఈమె.. ఇటీవల 'కేసరి చాప్టర్ 2' సినిమాలో నటించి, తన నటనతో అందరినీ అబ్బురపరిచింది. ప్రస్తుతం బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ తో కలిసి 'తు మేరీ మైన్ తేరా మైన్ తేరా తూ మేరీ 'అనే చిత్రంలో నటిస్తోంది. ఈ చిత్రానికి సమీర్ విధ్వాన్స్ దర్శకత్వం వహిస్తూ ఉండగా.. బాలీవుడ్ బడా నిర్మాత కరణ్ జోహార్ 'ధర్మ ప్రొడక్షన్స్ బ్యానర్' పై భారీ బడ్జెట్ తో ప్యూర్ రొమాంటిక్ లవ్ స్టోరీ గా ఈ చిత్రాన్ని రూపొంది స్తున్నారు. ఇకపోతే అనన్య - కార్తిక్ ఆర్యన్ కాంబినేషన్లో ఇదివరకే బ్లాక్ బస్టర్ మూవీ 'పతి పత్నీ ఔర్ ఓ ' అనే చిత్రం తర్వాత వీళ్ళిద్దరూ నటిస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగా పెరిగిపోయాయి. ముఖ్యంగా ఆ సినిమాతో వీరిద్దరికి మంచి గుర్తింపు రావడమే కాకుండా బాక్సాఫీస్ వద్ద





కూడా ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. అందుకే ఈ ఆన్ స్క్రీన్ బెస్ట్ జోడిగా పేరు సొంతం చేసుకున్న ఈ జోడి.. ఇప్పుడు మళ్ళీ తెరపై కనిపించబోతున్నారని తెలిసి అభిమానులు కూడా చాలా క్యూరియాసిటీగా ఎదురు చూస్తున్నారు. ఇకపోతే ఈ సినిమాను వచ్చే యేడాది ఫిబ్రవరి 13వ తేదీన రిలీజ్ చేస్తామని మొదట మేకర్స్ ప్రకటించారు. కానీ ఇప్పుడు అనూహ్యంగా ప్రీ పోన్ చేస్తూ ఈ ఏడాది డిసెంబర్ 31వ తేదీన సినిమాను రిలీజ్ చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించడంతో అభిమానుల ఆనందానికి అవధులు లేవని చెప్పాలి. ఇకపోతే ఈ సినిమాలో జాకీ ష్రాఫ్, నీనా గుప్తా తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా అటు సోషల్ మీడియాలో కూడా మరింత యాక్టివ్ గా మారింది ఈ ముద్దుగుమ్మ. అందులో భాగంగానే రోజుకు ఒక గ్లామర్ ఫోటోలు షేర్ చేస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది. అందులో భాగంగానే తాజాగా బ్లాక్ వన్ పీస్ డ్రెస్ ధరించి అందర్నీ మెస్మరైజ్ చేసింది అనన్య పాండే. సైడ్ నుండి ఎద అందాలను చూపిస్తూ కుర్రాళ్లను హీటెక్కిస్తున్న ఈ ముద్దుగుమ్మ.. స్టైలిష్ గా ఫోటోలకు ఫోజులిచ్చిన తీరు చూసి అభిమానులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. అంతేకాదు సైడ్ యాంగిల్ లో కొన్ని ఫోటోలు షేర్ చేసిన ఈమె.. ఈ బ్యాక్ సైడ్ నుంచి వీపు మొత్తం కనిపించేలా ఫోటోలకు ఫోజులిచ్చింది. ఇక ఇంత గ్లామర్ ను ఒకేసారి చూసేసరికి అభిమానులు, ఫాలోవర్స్ , నెటిజన్స్ అందరూ

# తెలుసు కదా... సిద్దు రీ ఎంట్రీ, ఫ్యాన్స్ ఫుల్ ఖుష్



: స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ ఈ ఏడాది ఆరంభంలో జాక్ సినిమాతో వచ్చి తీవ్రంగా నిరాశ పరిచాడు. టిల్లు వంటి వినోదాత్మక సినిమాతో వచ్చిన సిద్దు ఇలాంటి సినిమాతో వచ్చాడేంట్రా బాబు అంటూ చాలా మంది తీవ్రంగా ట్రోల్ చేసిన విషయం తెల్సిందే. సిద్దు జొన్నలగడ్డ యొక్క అభిమానులు ఆ సమయంలో తీవ్రంగా నిరుత్సాహం వ్యక్తం చేశారు. ఆయన మార్క్ సినిమా కోసం ఎదురు చూస్తున్నారు. ఈ సమయంలో సరికొత్త కథాంశంతో సిద్దు 'తెలుసు కదా' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అయ్యాడు. ఈ సినిమాకు నీరజ కోన దర్శకత్వం వహించడం విశేషం. ఇండస్ట్రీలో సుదీర్ఘ కాలంగా ప్రముఖ స్టైలిస్ట్‌గా, కాస్ట్యూమ్ డిజైనర్‌గా వ్యవహరిస్తున్న నీరజ కోన ఈ సినిమాతో దర్శకురాలిగా ఎంట్రీ ఇవ్వబోతుంది. ఇప్పటి వరకు వచ్చిన టీజర్, ప్రోమో వీడియోలు అన్ని కూడా సినిమాపై అంచనాలు పెంచే విధంగా ఉన్నాయి. ఎక్స్ లో రీ ఎంట్రీ ఇచ్చిన సిద్దు జొన్నలగడ్డ ఇప్పటికే 'తెలుసు కదా' సినిమా విడుదల కావాల్సి ఉండగా కొన్ని కారణాల వల్ల వాయిదాలు పడుతూ వచ్చింది. ఎట్టకేలకు సినిమా అక్టోబర్ 17న విడుదల కాబోతుంది. సరిగ్గా నాలుగు వారాలు ఉన్న నేపథ్యంలో ప్రమోషన్ కార్యక్రమాలు స్పీడ్ పెంచారు. ఇప్పటికే ఇద్దరు అమ్మాయిలతో హీరో ప్రేమ అంటూ హింట్ ఇచ్చారు. మరింత క్లారిటీ ఇస్తూ సినిమాకు సంబంధించిన మరో ఆసక్తికర వీడియోను విడుదల చేయడం జరిగింది. వీడియో ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ వీడియోను సిద్దు జొన్నలగడ్డ తన ఎక్స్ ఖాతా నుంచి షేర్ చేశారు. గతంలో సిద్దు ఎక్స్ లో ఉండేవాడు.

కానీ కొన్ని కారణాల వల్ల ఎక్స్ నుంచి సిద్దు బయటకు వచ్చేశాడు. అయితే తన సినిమాల ప్రమోషన్ కోసం, పర్సనల్‌గా ఫ్యాన్స్‌కి టచ్‌లో ఉండటం కోసం అన్నట్లుగా మళ్లీ ఎక్స్ లో సిద్దు జొన్నలగడ్డ రీ ఎంట్రీ ఇవ్వడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుష్ అవుతున్నారు. తెలుసు కదా సినిమా రిలీజ్ డేట్ ఫిక్స్ సిద్దు జొన్నలగడ్డ ఎక్స్‌లో మొదటి ట్వీట్‌లో..

హాలో ఎక్స్, నేను మీ.. తెలుసు కదా అంటూ తన ఎక్స్ ఖాతాను పరిచయం చేశాడు. ఇద్దరిని లవ్ చేస్తున్నట్లుగా ఉన్న మరో టీజర్‌ను సిద్దు ఈ ట్వీట్ కు జత చేయడంతో పాటు అక్టోబర్ 17న సినిమా విడుదల కాబోతుంది అంటూ అధికారికంగా ప్రకటించాడు. సిద్దు షేర్ చేసిన వీడియో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.

తక్కువ సమయంలోనే సిద్దు ఫాలోవర్స్ సంఖ్య పెరుగుతూ వస్తున్నారు. హీరోలు సోషల్ మీడియాలో లేకుంటే నడవని పరిస్థితి ఉంది. అందుకే స్టార్ బాయ్ రీ ఎంట్రీ ఇచ్చాడు. చాలా మంది పీఆర్ టీం, సినిమా జర్నలిస్ట్‌లు సిద్దు ఎక్స్ రీ ఎంట్రీకి సంబంధించిన విషయాన్ని తమ టైమ్ లైన్ లో షేర్ చేశారు. సిద్దు ఎక్స్ లో రీ ఎంట్రీ విషయం నెట్టింట వైరల్‌గా మారింది. ఇది అభిమానులకు ఖచ్చితంగా చాలా పెద్ద గుడ్ న్యూస్ అంటూ ఫ్యాన్స్ ట్వీట్ చేస్తున్నారు. టిల్లు క్యూబ్‌తో రానున్న సిద్దు జొన్నలగడ్డ అప్పుడెప్పుడో ఇండస్ట్రీలో అడుగు పెట్టినా లక్ కలిసి రాకపోవడంతో 2022 వరకు అవకాశాల కోసం వెతుక్కుంటూ వచ్చిన సిద్దు జొన్నలగడ్డ ఇప్పుడు వరుస సినిమాలు చేసే స్టార్ బాయ్ గా అవతరించాడు. హీరోగా మరిన్ని సినిమాలు చేసే అవకాశం ఉన్నా కూడా తక్కువ సినిమాలు చేస్తూ కెరీర్ లో ఎక్కువ విజయాల కోసం ప్రయత్నాలు చేస్తున్నాడు. ఈ ఏడాదిలోనే తెలుసు కదా సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న నేపథ్యంలో సిద్దు ఖచ్చితంగా విజయాన్ని సొంతం చేసుకుంటాడు అనే విశ్వాసంను వ్యక్తం చేస్తున్నారు. హీరోగా సిద్దు జొన్నలగడ్డ ప్రస్తుతం చేస్తున్న మరో సినిమా టిల్లు క్యూబ్. ఈ సినిమాకు సైతం సిద్దు సొంతంగా కథ రాసుకోబోతున్నట్లు తెలుస్తోంది. సితార ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్ లో నాగవంశీ ఇప్పటికే ఈ సినిమాను నిర్మించేందుకు గాను ఏర్పాట్లు మొదలు పెట్టినట్లు అధికారికంగా ప్రకటించాడు. తెలుసు కదా సినిమాతో పాటు రాబోయే టిల్లు క్యూబ్ గురించి వరుసగా ఎక్స్ లో కథనాలను సిద్దు పోస్ట్ చేస్తూ ఉంటాడేమో చూడాలి.

# రష్మిక ఖాతాలో మరో క్రేజీ ప్రాజెక్ట్..?



నేషనల్ క్రష్ రష్మిక మందన్న ఫాం గురించి ఎంత చెప్పినా తక్కువే. సౌత్ లో ఆమెకు తిరుగులేదు.. బాలీవుడ్ లో కూడా వరుస ప్రాజెక్ట్ లతో దూసుకెళ్తుంది. హిందీలో ఒకటి అర ఫ్లాపులు పడుతున్నా దాన్ని లెక్క చేయకుండా ఆఫర్లు ఇస్తున్నారు. లేటెస్ట్ గా షాహిద్ కపూర్ తో ఒక సినిమా ఫైనల్ అయినట్టు తెలుస్తుంది.

కాక్ టైల్ 2 లో రష్మిక ఛాన్స్ అందుకుందని తెలుస్తుంది. ఆల్రెడీ ఆయుష్మాన్ ఖురానా సినిమాలో అమ్మడు నటిస్తున్న విషయం తెలిసిందే. కాంచన 4లో రష్మిక మందన్న.. ఇక రష్మిక మందన్న ఖాతాలో మరో క్రేజీ ప్రాజెక్ట్ చేరినట్టు టాక్. కోలీవుడ్ సూపర్ హిట్ ఫ్రాంచైజీ కాంచన నాలుగో మూవీగా కాంచన 4 వస్తుంది. ఈ సినిమాను లారెన్స్ డైరెక్ట్ చేస్తూ నటిస్తున్నారు. ఆల్రెడీ ఈ సినిమాలో బుట్ట బొమ్మ పూజా హెగ్దే నటిస్తుందని టాక్. ఆమెతో పాటు రష్మిక మందన్న కూడా ఉంటుందని అంటున్నారు. సినిమాలో ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్స్ లో రష్మిక మందన్న ఉంటుందట. సో సినిమాలో రష్మిక ఘోస్ట్ గా కనిపిస్తుందని టాక్. ఇప్పటికే రష్మిక మందన్న డిఫరెంట్ రోల్స్ తో ఆడియన్స్ ని మెప్పిస్తూ వస్తుంది. ఇప్పుడు అమ్మడు కాంచన 4 లో కొత్త రోల్ లో సర్ ప్రైజ్ చేయబోతుందట. ఐతే మేకర్స్ నుంచి అఫీషియల్ కన్ ఫర్మేషన్ లేకుండానే కాంచన 4 లో రష్మిక ఉంటుందని సోషల్ మీడియాలో హంగామా మొదలైంది. విజయ్ దేవరకొండతో హిట్ సెంటిమెంట్.. రష్మిక మందన్న నిజంగానే కాంచన 4 లో ఉందా లేదా అన్నది త్వరలో తెలుస్తుంది. ఏది ఏమైనా మిగతా హీరోయిన్స్ ఏమో ఛాన్స్ లు లేక ఖాళీగా ఉంటే రష్మిక మాత్రం ఒక దానికి మించి మరొకటి అనిపించేలా అవకాశాలతో అదరగొట్టేస్తుంది. రష్మిక సినిమాలో ఉంది అంటే సినిమా సక్సెస్ అన్నట్టేలా క్రేజ్ తెచ్చుకుంది. అందుకే ఆమె వెంట దర్శక నిర్మాతలు పడుతున్నారు. ఇక తెలుగులో రష్మిక మందన్న ది గర్ల్ ఫ్రెండ్ సినిమా పూర్తి చేసింది. నెక్స్ట్ విజయ్ దేవరకొండ రాహుల్ సంకృత్యన్ కాంబో మూవీలో అమ్మడు నటిస్తుంది. ఈ సినిమా పీరియాడికల్ స్టోరీతో వస్తుంది. తప్పకుండా విజయ్, రష్మిక కాంబోకి ఉన్న హిట్ సెంటిమెంట్ ని ఇది రిపీట్ చేస్తుందని అంటున్నారు. విజయ్, రష్మిక కూడా ఈ సినిమా కోసం తమ ఫుల్ ఎఫర్ట్ పెట్టేస్తున్నారట. ఇద్దరి మధ్య ఆల్రెడీ మంచి కెమిస్ట్రీ ఉంటుంది కాబట్టి సినిమా నెక్స్ట్ లెవెల్ లో ఉంటుందని చెప్పుకుంటున్నారు. సో ఇటు సౌత్ లో స్టార్ ఛాన్స్ లతో పాటు బాలీవుడ్ లో మంచి ఫాం కొనసాగిస్తూ రష్మిక ఫుల్ స్వింగ్ లో ఉంది.